స్థాపితము 1925 అక్షర సం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటము 16 • సంచిక 35 | హైదరాబాద్ | 6-2-63 | బుధవారం | 4 పేజీలు 7 నయాపైసలు

ఆవడివద్ద ఖనిజవాయువు లభ్యం

మద్రాసు, ఫిబ్రవరి 5

మద్రాసుకు పడమటి వైపు 7 మైళ్ళ దూరంలోగల ఆవడివద్ద ఖనిజ వాయువు నిల్వలున్నట్లు భారత భూగర్భ సర్వేవారు జరిపిన పరిశోధనల వల్ల తేలింది.

ఇరిగా అప్పుడే ఈ ప్రాంతంలో ఖనిజవాయువు ఎంత లభించగలదో మదింపు చేయలేదు. కలకత్తాలోని భూగర్భ సర్వే ప్రధాన కార్యాలయానికి ఇక్కడ లభించే ఖనిజవాయువు శ్యాంపిల్ పంపబడింది.

జైళ్లలో చూపేవివక్షతను స్వస్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఆర్థిక స్థితిని బట్టి కొందరు ఖైదీలకు జైళ్ళలో మంచి సౌకర్యాలు కల్పించడముఇక ముందు మన రాష్ట్రములో రద్దు చేయబడుతుంది.

న్యాయ మరియు జైళ్ళశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసిరావు పత్రికా ప్రతినిధులకు ఈ విషయం తెలిపారు. జైళ్ళలో ఖైదీలను గూడు బి క్లాసు సి క్లాసు అనే పద్ధతి ప్రస్తుతము అమలుపరచబడుతున్నది.

నాల్గవ ప్రణాళిక ప్రారంభానికి ముడిసరుకే ఉత్పత్తి

దేశీ గనులలో 6 మిలియన్ టన్నులకు పెంచాలని సంకల్పం



కూర్మగోదావరి జిల్లా గడ్డంపల్లిలో గాంధీ విగ్రహం ప్రతిష్ఠన కీర్తిశేషులు శ్రీ వల్లంభాయి విగ్రహాన్ని ఈనాడ్య ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆవిష్కరించారు.

తెలంగాణాలో విద్యుచ్ఛక్తికోత

1965 జనవరి వరకు కొనసాగింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 5

తెలంగాణా ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సరఫరాలో ఇరిగా కొరత ఉన్నందున విద్యుచ్ఛక్తి వాడకముపై పరిమితులు 1965 జనవరి 25 వ తేదీ వరకు కొనసాగుతాయి.

ఈ ఉత్తర్వు తెలంగాణాలోని తొమ్మిదిజిల్లాలకు వర్తిస్తుంది. అయితే రైల్వేలు ఆస్పత్రులు నర్సింగ్ హోంలు క్లినిక్‌లు, నీటి సరఫరా, పారిశుద్ధ్య సౌకర్యాలు, పోస్టాఫీసులు, ఆలిండియా రేడియో, రూరల్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసులు, రక్షణ కర్మాగారాలు, టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి, విమానాశ్రయం, అగ్నిమాపక స్టేషన్, అణ్వాయుధాలు, టెలిప్రింటర్లు, పోలీస్ రేడియో ఆర్గనైజేషన్, పెద్ద రెఫ్రిజిరేటర్ ప్లాంట్లు, ఐస్ ఫ్యాక్టరీలకు విద్యుచ్ఛక్తి కోత నిర్బంధము కాదు. ఈ క్రొత్త ఉత్తర్వును అనుసరించి ఆయా విద్యుచ్ఛక్తి రెవెన్యూ ఆఫీసుల డివ్యూటి చీఫ్ అకౌంటెంట్ వాడకందార్లకు కోటాల నిర్వహిస్తారు. 1961 జనవరి మొదటి తేదీ నుండి 1961 డిసెంబర్ చివరి తేదీవరకు నెలవారి విద్యుచ్ఛక్తి వాడకాన్ని బట్టి 20 శాతాన్ని తగ్గిస్తూ ప్రస్తుత వాడకాన్ని తైకోటా నిర్ణయించబడుతుంది ఈకోటానిర్ణయంపై అభ్యంతరమున్నవారు సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఆపరేషన్) హైదరాబాద్‌కు తమ కేసును నివేదించుకోవాలి.

చెకోస్లోవేకియా కొనుగోళ్ళు ప్రతినిధివర్గం

శ్రీ మనూభాయ్‌షాతో సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

చెకోస్లోవేకియానుంచి భారతదేశానికి వస్తున్న కొనుగోలు ప్రతినిధివర్గం ఇక్కడ అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనూభాయ్‌షాను కలుసుకొని చెకోస్లోవేకియా భారతీయ ఉత్పత్తులను పూర్వకంటే ఎక్కువగా కొనుగోలు చేయడానికి పరిశీలించిన వివిధ ప్రతిపాదనలను చర్చించింది. ఈ ప్రతినిధివర్గానికి చెకోస్లోవేకియా విదేశ వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన ఆసియా విభాగము డైరెక్టర్ శ్రీ జోవాకెక్ వాయకత్వము వహించారు. వస్త్రాలు, గోనెసంచులు, ఉక్కుముక్కలు, ఇతర ఉక్కు సామగ్రులు, నూనెలు, యంత్ర పరికరాలు, తోలు సామానుల కొనుగోలు జరిపే విషయములో నీరు ఆసక్తి కన్పరచారు.

ఇతడముందు ఈ ప్రతినిధివర్గము పత్తులను చెకోస్లోవేకియా రాయబార కార్యాలయానికి చెందిన వాణిజ్య సంబంధాల శ్రీ వి. కర్పాజామ్ కేంద్రమంత్రికి పరిచయము చేశారు. చెక్సయిన్ కమిషనర్ శ్రీ ఆర్. డి. దొరైస్వామి, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన అంతర్జాతీయ వాణిజ్య విభాగములో ఉపకార్యదర్శి శ్రీ కె. ఎల్. దలార్ కూడా హాజరయ్యారు.

చెనా వద్దగల భారత యుద్ధ ఖైదీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

భారత ఉత్తర సరిహద్దులలో జరిగిన పోరాటములో చైనావట్టుబడిన భారత యుద్ధ ఖైదీల 820 మందిపేర్లు భారత రెడ్‌క్రాస్ సంస్థకు అందినట్లు భారత ప్రభుత్వానికి సమాచారము చేరింది.

చైనా వద్ద మొత్తము 2165 మంది యుద్ధ ఖైదీలున్నారు.

వీరిలో 468 మందిపేర్లు ఈ వరకే భారత ప్రభుత్వానికి తెలుపబడినవి.

నాల్గవ ప్రణాళిక ప్రారంభం

బరోడా, ఫిబ్రవరి 5

నాల్గవ ప్రణాళిక ప్రారంభం వరకు మనదేశములో సాలీనా ఐదునుండి ఆరుమిలియన్ టన్నుల ముడిసరుకే ఉత్పత్తిని సాధించుటకు ఇంధన తైలం మరియు ఖనిజ వాయువు కమిషన్ కృషి చేస్తున్నది.

మూడవ ప్రణాళిక కాలానికి ఆయిల్ ఇండియా లిమిటెడ్ సంస్థ మూడు మిలియన్ టన్నుల సూనె ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నది. నాల్గవ ప్రణాళికలో ఏటా 6 నుండి 9 మిలియన్ టన్నుల సూనె ఉత్పత్తి దేశీ గనుల నుండి సాధింపబడవచ్చునని తలచబడుతున్నది. కేంద్ర గనులు ఇంధన తైలశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఆయిల్ ఇండియా కంపెనీ మరియు ఇంధన తైలం ఖనిజవాయువుకమిషన్ మూడవ ప్రణాళిక కాలానికి ఆరుమిలియన్ టన్నుల నుండి సూనెఉత్పత్తిని ముందిరిచగలదని ఈవరకే ప్రకటించారు.

దేశర స్వాతంత్ర్యం పొందడానికి పూర్వం అస్సాంలోని దిగోయినూనె గనులలో ఏటా 0.5 మిలియన్ టన్నుల సూనె ఉత్పత్తి అయ్యేది. అప్పుడు అస్సాం రాష్ట్రం అవం సూనెగనుల అన్వేషణకై ప్రయత్నంగూడా జరుగలేదు. దేశం స్వాతంత్ర్యాన్ని పొందిన మీదట ప్రభుత్వం ఈరంగంలో ప్రవేశించింది. ఆయిల్ ఆయిల్ కంపెనీతో పార్టనర్‌షిప్ ఒప్పందాన్ని చేసుకున్నది. అస్సాంలో నహర్‌టాటియా, హుగిరిజాన్ మరియు మొరాన్ సూనె గనులు కనుగొనబడినవి. ఆయిల్ మరియు నేచురల్ గ్యాస్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పరచింది

ఈ కమిషన్ అంక్లేశ్వర్ వద్ద సూనె గనిని కాలేవద్ద ఖనిజ వాయువు క్షేత్రాన్ని ఏర్పరచింది. ఏటా ఐదు మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతున్నది. లోరికాయిలోని రెండు కర్మాగారాలలో సూనె శుద్ధం చేయబడుతున్నది. ఈ క్షేత్రంనుండే గుజరాత్ రిఫైనరీకి రెండు మిలియన్ టన్నుల క్రూడాయిల్ సరఫరా జరగలదు.

మూడవ ప్రణాళికాలానికి పల్లెటి విభాగంలోగల గౌహతి బారౌలి సూనె శుద్ధి కర్మాగారాలకు సాలీనా 4.00 మిలియన్ టన్నుల ముడిసూనె అవసరము కాగలదు. వీటికి అస్సాంలో కనుగొనబడిన మూడు క్రొత్త గనుల నుండే సూనె సరఫరా కావాలి

పాంజిం స్టేట్ బ్యాంకులో సమకూరిన రక్షణ నిధి

పాంజిమ్, ఫిబ్రవరి 5

పాంజిమ్‌లోని స్టేట్ బ్యాంకాఫ్ ఇండియాలో జమఅయిన జాతీయ రక్షణ నిధి 4 లక్షల 28 వేల 906.71 రూపాయలుదాకా ఉన్నట్లు తెలుపబడింది.

బ్యాంకులో 1936.9 గ్రాముల బంగారు నగలు కూడా సమకూరాయి.

ఇవికాక నేరుగా ప్రధానికి, రిజర్వు బ్యాంకుకు పంపిన నిధి వేరుగా ఉంది.

వర్కింగు జర్నలిస్టుల ఫెడరేషన్

ఢిల్లీలో ఎగ్జిక్యూటివ్ కమిటి సభలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

ఫిబ్రవరి 18 నుండి 20వరకు భారత వర్కింగ్ జర్నలిస్టులఫెడరేషన్, ఫెడరల్ ఎగ్జిక్యూటివ్ కమిటిఢిల్లీలోసమావేశము కాగలదు. మూడు రోజులు జరిగే ఈ సమావేశములో రెండవపేజీలోద్దు పరిష్కారము వర్కింగు జర్నలిస్టుల చట్టము నిబంధనల అమలు జరిపించడము, పారిశ్రామిక పరిరక్షణచట్టానికి చేయవలసిన సవరణలగురించిసూచనలు మున్నగు అంశాలు తర్కము కాగలవు.

ఈ సభలకు ఎ.సి. జెకర్జీ అధ్యక్షత వహిస్తారు.

శ్రీ అలగేశన్ హైదరాబాదు రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 5

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ శాఖామంత్రి ఎం. అలగేశన్ 11వ తేదీ సాయంకాలము తెంగుళూరు నుండి హైదరాబాద్‌కు విచ్చేస్తారు. ఫిబ్రవరి 12 మంగళ వారముఆయన హైదరాబాద్‌లో వుంటారు.

ప్రపంచవ్యవహారాల్లో ఇండియా పాత్ర

క్యూబా పత్రికల ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

గణతంత్ర దినోత్సవ సందర్భముగా క్యూబాలోని అనేక పత్రికలు భారత దేశము విధానాలను ప్రశంసించాయి.

బొహెమియా అనే వార పత్రిక ఇలా వ్రాసింది: అతి పురాతనమైన చరిత్ర, సంస్కృతి కలిగినది భారతదేశము పారతంత్ర్యంనుండి విముక్తి, స్వయం నిర్ణయాధికారము, నిరాయుధీకరణ ఈ వివిధ సమస్యలపై దృఢమైన వైఖరి అవలంబిస్తూ. ఇండియా కొత్తగా స్వాతంత్ర్యము పొందిన దేశాలలో ప్రముఖ స్థానం వహిస్తోంది. ఓమన ఘడియల్లో ప్రధాన మంత్రి నెహ్రూ ప్రభుత్వము తమపట్ల ప్రకటించిన మైత్రిని క్యూబన్ ప్రశంసిస్తున్నారు. గత కాలపువలస విధానం దుష్ఫలితాలను అధిగమించడానికి వర్తియత్నిస్తున్న భారతజాతికి ఎప్పుడూ లేనంత ఉజ్జ్వల భవిష్యత్తు ఉందనడములో సందేహంలేదు.

హవానా దినపత్రిక హోయ్ ఇలా వ్రాసింది.- యిండియా ఈ జాతీయ పర్వదినము ప్రపంచ ప్రజలందరికీస్ఫురణీయమైంది. అణ్వస్త్రాలనూ, ఇతర ఆయుధాలనూవిసర్జించాలనీ, ప్రపంచ యుద్ధము రాకుండా కట్టుదిట్టాలు చేయాలనీ ఒకవంక ఉద్ఘాటిస్తూ, మరోవంక ఏ మిలిటరీ కూటమిలోనూచేరుకలపకుండా ఇండియా అలీన విధానాన్ని అనుసరిస్తోంది.

రివల్యూషన్ అనే దినపత్రిక ఇలా వ్రాసింది: బ్రిటిష్ సామ్రాజ్యవాద శృంఖలాలను ఇండియా చేధించింది. ప్రజాస్వాతంత్ర్యానికి అర్థరక్షకునైన సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిస్తున్న ఒక శక్తివంతమైన వర్గం కార్యశీలాపాలలో భారతదేశం ప్రముఖ పాత్ర వహిస్తోంది.

ఇండియా-చైనాలమధ్య సరిహద్దు వివాదం శాంతియుతంగా పరిష్కారమయ్యే అవకాశంఏర్పడడం ముదావహం.

భారతప్రజలకు శాంతి అభ్యుదయాలతో కూడిన ఉజ్జ్వల భవిష్యత్తు కలగాలని ఆశాంక్షిస్తున్నాం.

శ్రీ ఎర్రంరంగనాయకులుపై అవిశ్వాస ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 5

మున్సిపల్ కాంగ్రెస్ పార్టీసభ్యుల సమావేశము. హైదరాబాద్ నగర కాంగ్రెస్ కమిటి కార్యాలయములో డిప్యూటి లీడర్ ఎస్ ఎమ్. జీలానీ అధ్యక్షతన జరిగింది. దీనికి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీలోని 56 గురు సభ్యులలో 48 గురు హాజరయినారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీలీడర్ శ్రీ ఎర్రంరంగనాయకులుపై ఈ సమావేశములో అవిశ్వాస తీర్మానము ఆమోదింపబడింది. ఇదే శ్రీరంగనాయకులు స్థానే క్రొత్త నాయకుని ఎన్నుకోవడానే ఈసమావేశము ముగిసింది.

ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘాలు

సమగ్రమైన కార్యక్రమం రూపొందింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను పునరుజ్జీవింపజేసేందుకు కొమ్మిడి రాష్ట్రప్రభుత్వాలు ఒకసమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించాయి. ఆ రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ, మహారాష్ట్ర, మధ్యాన్ను, మైసూర్, మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్.

లక్నోలోజరిగే సహకార శాఖా మంత్రుల సమావేశం ప్రతిరాష్ట్రంలోనూ అభివృద్ధిచేయవలసిన సహకారసంఘాల పంపాకు నిర్దేశించవలసిన లక్ష్యాలను పరిశీలిస్తుంది. ఇందుకు సంఘాలను ఎంపిక చేసేదుకు ఈ సమావేశం స్థూలముగా సూత్రావళిని నిర్ణయిస్తుంది.

రాష్ట్రాలురూపొందించిన తృతీయ పంచవర్షప్రణాళికలో దాదాపు 13 వేల సహకార సంఘాలను అభివృద్ధిచేయాలని లక్ష్యం నిర్దేశించబడింది. వాటిలో 14వేల సంఘాలు ఈయేడాది అభివృద్ధి చేయబడతాయి.

ఉత్తర సరిహద్దుల్లో ప్రస్తుత స్థితి

స్థిరీకరింపబడాలని చైనా

ఉప ప్రధాని వింత వాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

నిలోన్ జాతీయ దినం సందర్భంగా పెకింగ్‌లో జరిగినవిందులో ప్రసంగిస్తూ చైనా ఉప ప్రధాని పోయిపో ప్రస్తుతం ఉన్న తీరుగా ఇండియా - చైనా సరిహద్దులో యుద్ధ విరమణ స్థిరీకరింపబడి తిరిగి పోరాటం జరుగకుండా చూడాలని ఇదే న్యాయమయిన ఆచరణీయమైనపద్ధతని చెప్పడము కొలంబో రాజ్యాలు ఈ వివాద జాతీయుత పరిష్కారంకై చేసేప్రయత్నాన్ని భంగపరచడానికి ఉత్సాహాన్ని తంపడానికే తోడ్పడుతుందని అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నాయి.

చైనా వాయకులు చేసే ప్రకటనలు అన్నీ కొలంబో ప్రతిపాదనల పెకింగ్ ప్రభుత్వం అంగీకరించడలవడం లేదని స్పష్టపరుస్తున్నాయి.

చీరాల సహకార నూలుమిల్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 5

గుంటూరు జిల్లాలోని చీరాలలో సహకారనూలుమిల్లుకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఈనెల 18వ తేదీ ప్రారంభోత్సవం చేస్తారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలమంత్రి డా॥ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహిస్తారు.

శ్వాసకోశ వ్యాధులపై అంతర్జాతీయ సభలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

శ్వాసకోశ వ్యాధులపై ఇక్కడ ఫిబ్రవరి 22 నుండి 24వరకుజరిగే 7వ అంతర్జాతీయ మహాసభకు వర్ధాని నెహ్రూ పారిశోత్సవం చేస్తారు. ఈ సభలో తొలివాటి కార్యక్రమానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షత వహిస్తారు. విదేశాలనుండి దాదాపు వాల్గువందల ప్రతినిధులు మనదేశంనుండి మరో వాల్గువందల ప్రతినిధులు ఈ సభలకు హాజరవుతారు.

నేడే నగరంలోని కళాశాలల పునః ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఉస్మానియా విశ్వవిద్యాలయఆర్ట్సు అండ్ సైన్సు కళాశాలలు ఇతర అనుబంధ కళాశాలలు రేపటి నుండి తెరువబడుతవి.

సహకార సంఘాల వనరుల అభివృద్ధికి చర్యలు

మార్కెటింగ్ సౌకర్యాలపై కూడా

మంత్రుల గోష్ఠిలో పరిశీలనావకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

లక్నోలో మూడువారం ఆరంభములో రెండురోజుల సూటు జరుగనున్న రాష్ట్ర సహకారశాఖామంత్రుల సమావేశంలో చర్చింపబడే ప్రధానాంశాలలో సహకార సంఘాల వనరుల అభివృద్ధికి పద్ధతులు అన్నది ఒకటియై ఉంది.

ఈ అత్యవసర పరిస్థితిలో సహకార సంఘాల వనరులను పెంపొందించవలసిన అవసరము మరీ అధికమయింది. సహకార సంఘాల కృషిని పెంపొందించడానికి కేంద్రప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని సూచనలు చేసినది. వాటిలో ఒకటి వ్యవసాయదారులలో అధిక సంఖ్యాకులు సహకారోద్యమములో పాల్గొనునట్లు చేయటానికి తీవ్రముగా కృషి సల్పటం. మరొకటి సహకార సంఘ సభ్యుని వాటాడబ్బు - అతడు తీసుకున్న అప్పులకు మధ్య నిష్పత్తిని పరిశీలములోగూడా సభ్యుని అప్పులలో 20 శాతం వరకు అతని వాటాడబ్బు ఉండునట్లు చేయటానికి గాను పెంటనే 1/8, కి ముందు సంవత్సరము 1/5కు తగ్గించాలి. సహకార సంఘాల సభ్యులు రెండు, మూడు సంవత్సరాలవరకు తమలాభాలను తీసుకోకుండా ఆ సంఘాల రిజర్వులను పెంచాలని, ఇలా చేయకపోతే ఆ లాభాలను ఆదనపు వాటాడబ్బుగా మార్చాలని గూడా సూచించింది. సభ్యులు ప్రతిసంవత్సరం అప్పులతీర్చే సమయంలో అయితే మరి మంచిది- వారు అప్పుతీసుకున్న దానిలోఅయిదు శాతం, లేదా సదరు కొనసాగించబడిన ప్రాంతంలో ఎక్కువకి రూ 2 చొప్పున తప్పకుండా డబ్బును డిపాజిట్ చేయునట్లు చేసి చూడాలి. ప్రాథమిక సంస్థలతో పాటుగా పరిస్థితి అభివృద్ధి పడునట్లుచూడాలి.

ప్రాథమిక సంఘాల పటిష్ఠత మీదనే దాలావరకు అవి అప్పులను యిచ్చగల సామర్థ్యము ఆధారపడి ఉంటుంది- అందులేత ఆ ప్రాథమిక సంఘాలను పునరేర్పాటుచేసి, పునరుద్ధరించి పటిష్ఠం

(చివరి పేజీ చూడుడు)

దక్షిణాఫ్రికాలో ప్రజాస్వామ్య సాధన

అందాకా ఆఫ్రేషియా రాజ్యాలు విశ్రాంతి తీసుకోరాదని జూలియస్ నైరేరే

మోషి (టాంగనీకా), ఫిబ్రవరి 5

టాంగనీకా అధ్యక్షుడు జూలియస్ నైరేరే నిన్న ఇక్కడ ఆఫ్రేషియా సమావేశాన్ని ప్రారంభిస్తూ దక్షిణాఫ్రికాలో నిమనదోడయలు పక్షపాత ప్రవృత్తి క్రింద అణగద్రొక్కబడి యాతనలు పడుతుంటే మనం చూస్తూ దూరముండజాలమని హెచ్చరించాడు.

ఈ అగౌరవ స్థితి తొలగేవరకూ మనం విశ్రాంతితీసుకోలేము. దక్షిణాఫ్రికా ప్రస్తుత ప్రభుత్వం పతనమైనంగు విచక్షణ లేని ప్రజాపాలనిర్వహణ ప్రభుత్వం ఏర్పడేదాకా మనం ఉద్యమించాల్సిందేనని టాంగనీకా అధ్యక్షుడు జూలియస్ నైరేరే ప్రకటించాడు.

ఈ ఆఫ్రేషియా సమావేశానికి 60 దేశాలనుండి 400 ప్రతినిధులు హాజరయ్యారు. టాంగనీకా ఆఫ్రికన్ జాతీయ యూనియన్ ఒక సమ్మేళనాన్ని సందేశాన్ని పంపింది.

టాంగనీకా హోం వ్యవహారాల మంత్రి ఆస్కార్ కంబోనా యీ ఆఫ్రేషియా సమావేశానికి అధ్యక్షత వహించాడు.

దక్షిణాఫ్రికా వ్యవహారంలో ఎవ్వరూ తటస్థంగా ఉండజాలరని కచ్చితమైన వాణిజ్య దౌత్య సంబంధాలు బాయికాట్ ఉద్యమం కొనసాగిస్తే దక్షిణాఫ్రికా నియంతృత్వం పతనం కాకపోదని నైరేరే అన్నాడు. సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వాతంత్ర్యానికి కట్టుబడి ఆ లక్ష్యాలతో పనిచేసే రాజ్యాలు జాలా ఉన్నాయనీ వాటి బలం మనకు ఉండగలదనీ నైరేరే పేర్కొన్నాడు.

ఇప్పటివలె నిర్లక్ష్యంచేపిస్తూ ప్రతిదేశం మనతోటి దక్షిణాఫ్రికా ప్రజలకు ద్రోహంచేయజాలదని పరిశీలించాగ్రహించాలనీ కూడా శ్రీ నైరేరే హెచ్చరించాడు.

ఆఫ్రేషియా రాజ్యాలన్నీ సమైక్యంగా ఉండి సాధించాలని ఆయన అన్నాడు.

రు. 50 వేల ఖరీదుచేసే బంగారం పట్టుబడి

అలెప్పి, ఫిబ్రవరి 5

రు. 50 వేల విలువచేసే 14 వన్నె కన్నా ఎక్కువ వాణ్యముకల బంగారము (8 వేల గ్రాములు. ఇక్కడ ఒక పెద్ద బంగారు దుకాణముముందు పట్టుబడింది. ఈ దుకాణదారు పై బంగారము తనవద్దనిల్వఉన్నట్టుల ప్రభుత్వానికి తెలుపలేదు.

పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు వసతి సౌకర్యాలు

గృహ నిర్మాణ శాఖా మంత్రుల సమావేశం సిఫార్సు

బొంబాయి, ఫిబ్రవరి 5

పరిశ్రమల్లో పని చేసే కార్మికుల వసతి సౌకర్యాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖామంత్రులసమావేశం సిఫార్సుచేసింది.

జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా, పారిశ్రామికోత్పత్తిని పెంపొందించవలసివుంది కాబట్టి కార్మిక గృహవసతి కార్యక్రమాన్ని అత్యవసర పథకముగా పరిగణించాలని ఆ సమావేశం అభిప్రాయ పడింది.

కేంద్ర గృహ నిర్మాణ, పునరావాసశాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తృతీయ పంచవర్షప్రణాళిక కాలములో గృహ నిర్మాణ పథకాలకు కేటాయించిన రూ॥ 150 కోట్ల మొత్తము తగ్గకుండా చూడడానికి కృషి జరుగుతుందని యీవాళటి సమావేశానికి ప్రత్యేకాహ్వానంపై హాజరైన జీవిత బీమా వ్యాపార సంస్థ అధ్యక్షులు, శ్రీ బి. కె. కాల్ వెల్లడి యిచ్చారు.

కటాంగా కమాండరిన్ చీఫ్ లియోపాల్డువిల్‌కు ప్రయాణం

ఎలిజబెత్‌విల్, ఫిబ్రవరి 5

కాంగో కేంద్ర ప్రభుత్వముతో కుదుర్చుకొన్న ఒప్పందానికి సంబంధించిన పత్రము పైసంతకము చేయడానికై కటాంగాకమాండర్ ఇన్ చీఫ్ జనరల్ నొర్బెరోమోకె తన 25మంది అధికారులతోకలసి నిన్న ఇక్కడినుంచి లియోపాల్డువిల్‌కు వెళ్ళారు.

కటాంగా సైనిక కమాండర్ ఇన్ చీఫ్ తో లియోపాల్డువిల్‌కు వెళ్ళిన ఇద్దరు సీనియర్ అధికారులు రాయిటర్ విలేఖరితో మాట్లాడుతూ కటాంగా వేర్పాటు విమర్శించినందుకు తమను రాజకీయ ఖైదీలుగా కటాంగాలో 6 నెలలపాటు ఉంచినట్లు తెలిపారు.

నీలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
ESTD 1914
సుల్తాన్ బజార్, హైదరాబాద్

నాణ్యమైన
డ్రై క్లీనింగ్, డయింగ్, లేక్ డ్యాపింగ్
మీ బట్టలను
ఫ్రెష్‌నెస్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్‌కు పంపండి

14 వన్నె మించిన బంగారం నగల అమ్మకం

ఫిబ్రవరి 9 దాటి అనుమతించాలన్న అభ్యర్థన నిరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

14 వన్నె బంగారంకన్న ఎక్కువ వన్నె బంగారంతో చేసిన నగల్ని అమ్మడానికిగల గడువు సమయాన్ని ఫిబ్రవరి 9 దాటి పెరిగాల్సిందిగా వచ్చిన అభ్యర్థనల్ని బంగారం కంట్రోల్ బోర్డు నిరాకరించినట్లు తెలుస్తున్నది.

బంగారము కంట్రోల్ నిబంధనల్ని గురించి బంగారం పరిశ్రమకు చెందిన ఆరు ప్రతినిధివర్గాలు చెప్పిన అంశాలను బంగారము కంట్రోల్ బోర్డు వారు వాల్లు గంటలకొద్దీ వినివున్నారు

అచ్చపు బంగారంతో కొన్ని నగల్ని ఎగుమతుల నిమిత్తం తయారు చేయనిస్తామనికూడా వారు తోరారని తెలుస్తున్నది.

నిర్మూరు టౌన్ మున్సిపాల్టీ

అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు

నిర్మూరు ఫిబ్రవరి 5

నిర్మూరు టౌన్ మున్సిపాల్టీ అధ్యక్షుడుగా శ్రీ ముంతీంద్ర రావు ఎన్నికైనట్లు ప్రకటింపబడింది. శ్రీ అదిమల్ల విఠల్ రావు ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనారు.

మథోల్ టౌన్ మున్సిపాల్టీ సభ్యుడుగా శ్రీ భగవంతరావు, కోస్గి మున్సిపల్ కమిటీకి శ్రీ గిరప్ప కూడా ఎన్నికైనారు.

బ్రిస్టల్ భారతీయుల రిపబ్లిక్ దినోత్సవం

లండన్ ఫిబ్రవరి 5

బ్రిస్టల్ భారతీయుల సంఘం ఆధ్వర్యాన జనవరి 26 వ భారత రిపబ్లిక్ దినోత్సవం జరిగినది. దారిద్ర్య నిర్మూలనకు భారతదేశము చేస్తున్న కృషిని బ్రిస్టల్ సిటీ కౌన్సిల్ సభ్యుడు ఆల్డర్ మన్ హెన్రీ హెన్సీ వివరించారు. లండన్ బాలికా పాఠశాలలో ఫ్రెంచ్ బోధించుతున్న శ్రీమతి నిర్మలాసేన్ గుప్త నృత్యము చేశారు. బ్రిస్టల్ ఓల్డ్ విక్ థియేటర్ స్కూల్ విద్యార్థి శ్రీ డేవిడ్ వచన పఠనం చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయునది ఏమనగా నా మోకిల్ అయిన పబ్లిసిస్ రామచూడమ్మ. భర్త వెంకట నారాయణరావు గ్రామం లక్ష్మాపురం. హాల్ మకాం పాలేపల్లి పైపుమండి ఈ క్రింది ప్రకటన చేయబడుచున్నది.

ది. 29-1-68 తేదీ గల గోలకొండ దిన పత్రికలో శ్రీ పబ్లిసిస్ మురళీధర్ రావు గ్రామం అత్మకూర్ గారి వైపునుండి శ్రీ మహమ్మద్ అబ్బాస్ అడ్వొకేట్, భువనగిరిగారు చేసిన ప్రకటన చూచి చాలా ఆశ్చర్యము కలిగినది. శ్రీ మురళీధర్ రావుగారు నా మోకిల్ బావగారైన పబ్లిసిస్ వెంకట రామనర్సయ్యగారి పెంపుడు కొడుకు, కాని నా మోకిల్ భర్త వెంకటనారాయణరావుగారి భాగమునకు గా బడిన భూములలో అతనికి ఎలాటి అధికారమూ హక్కు లేదు. నా మోకిల్ ఇష్టము లేనిదే అమ్ముకొనుటకు దాన ధర్మములు యిచ్చుకొనుటకు కూడా అధికారము కలదు. ఇది గాకనే లక్ష్మాపురం గ్రామములో గల భూముల పైన మురళీధర్ రావు గారికి ఏలాటి సంబంధము లేదు. నా మోకిల్ ఇంతకు ముందు అమ్మిన భూముల పైనవే గాని, ఇప్పుడు అమ్మబడు భూములపైన గాని పదరు మురళీధర్ రావుగారికి ఏమీ సంబంధములేదు. కాబట్టి యిప్పుడు ఖరీదుచేసి, బయానాలు ఇచ్చిన లక్ష్మాపురం రైతులు నా మోకిల్ తో పూర్తి రకము దెల్లించి, పైమంకిల్ చేయించుకొనవలయును. లేదా చట్టప్రకారము ముప్పాయి ఇవ్వవలసి యుండును.

శ్రీ మురళీధర్ రావుగారు అత్మకూర్, కొంటాల్ ధర్మాపురము గ్రామముల లో నా మోకిల్ యొక్క స్వంతభూములు అమ్ముచున్నట్లు తెలుస్తున్నది. నా మోకిల్ కు సంబంధించిన భూములు ఎవరేగాని కొనినయెడల చెల్లనేరవు. ఇందునుంచి నా మోకిల్ కు అయిన నష్టమునకు కొనినవారలే బాధ్యులు కాగలరు

ఇట్లు

కె. వెంకటేశ్వరరావు

అడ్వొకేట్,

భువనగిరి.

శుభకృత్ సం॥ మాఘ శు॥ త్రయోదశి రా 7-52 పునర్వసు రా 2-28 ప వ 2-18 మొ॥ 8-55 వరకు (శాలివాహన శకము: 17-11-1889) 6-2-1968 బుధవారము

"మిత్త్రులు భార్యలు భ్రాతలు బుత్త్రులు నిజకార్యపరులు బోధము సుమ్మాత్మ త్రాణమునకుమూలము ధాత్రీపతిపర్య యెవ్వి ధంబునఁ జూడన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

6 ఫిబ్రవరి 1968

బుధ వారము

విశ్వవిద్యాలయ సంఘటన

—(0)—

ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు అధీనమైయున్న అన్ని కళాశాలలను రెండు రోజులు మూసివేయుట జరిగినది. ఆర్ట్సుకళాశాలలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనల సందర్భమున జరిగిన దురదృష్టకర సంఘటనల ఫలితముగా రెండు మూడు రోజులు కళాశాలలను మూసివేయు అవశ్యకత యేర్పడినది. తిరిగి యీ రోజునుండి కళాశాలలు పని చేయగలవు. విద్యార్థులు క్రమశిక్షణతో శాంతియుతముగా వ్యవహరించి కళాశాలలలో అధ్యయనము సక్రమముగా జరుగుటకు కావలసిన ప్రశాంత వాతావరణమును సృజించగలరని విశ్వసించుచున్నాము.

విద్యార్థుల సమావేశాలలో దౌర్జన్యములు చెలరేగుట యెంత మాత్రమును వాంఛనీయము కాజాలదు. సత్వర భవిష్యత్తులో జీవిత ప్రాంగణమున అడుగుపెట్టి వివిధ పౌరబాధ్యతలను నిర్వహించవలసిన విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రజాస్వామిక సాంప్రదాయాలకు అనుగుణముగా తమ వ్యక్తిత్వాలను రూపొందించుకొనవలసియుండును. క్రమశిక్షణ, సహనము ఆత్యంత ప్రధానమైనవి. సమస్యల పరిష్కారమునకు దౌర్జన్య రహితమైన విధానాల అవలంబన మిక్కిలి ముఖ్యమైనది. మొత్తముమీద గడచిన దానికి విచారించి ప్రయోజనము లేదు. కళాశాలల విద్యార్థులు యికముందు యిటువంటి సంఘటనలు జరుగకుండునట్లుగా వ్యవహరించగలరని మేము విశ్వసించుచున్నాము. విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల హితవును ఆలకించి విద్యార్థులలో సమైక్యత, మైత్రి, శాంతి వర్ధిల్లునట్లుగా కృషి చేయగలమని విద్యార్థుల నాయకులు ఉపాధ్యాయులకు హామీ నిచ్చినట్లు తెలిసికొని మేము మిక్కిలి సంతోషించుచున్నాము. తిరిగి యీ రోజునుండియధాప్రకారముగా, ప్రశాంతముగా క్రమశిక్షణతో అధ్యయన కార్యక్రమము కొనసాగగలదని ఆశించుచున్నాము.

నగరములో కలరా

హైదరాబాదు నగరములో కొన్ని కలరా కేసులు హాస్పిటల్ లో చేర్చబడినట్లు వార్తలు తెలుపుచున్నవి. ఈనెల మొదటి మూడు నాలుగు రోజులలో సుమారు నూరుకలరా కేసులు గుర్తించబడినవని యీ వార్తలు తెలుపుచున్నవి. ఆరోగ్యశాఖాధికారులు యీవిషయమై ప్రజలకు తగిన హెచ్చరిక చేసినట్లు కానరాదు. ఆరోగ్య శాఖాధికారుల యీఅజాగ్రత్త మిక్కిలి శోచనీయమైనది. ఆరోగ్యశాఖాధికారులు చేతులు ముడుచుకొని కూర్చుండుట మిక్కిలి సంతాపకరమైన సంగతి.

సిద్దిపేట సమీపములో ఒక జాతరకు వెళ్ళిన కొందరు యాత్రికులు యీవ్యాధిని నగరానికి తీసికొని వచ్చినట్లు చెప్పబడుచున్నది. కాని యీవిషయములోగూడ ఆరోగ్య శాఖాధికారులు సకాలములో తగిన హెచ్చరిక చేయకపోవడము వలన వారు తమ బాధ్యతను సరిగా నిర్వహించలేదని చెప్పవలసియుండును. ఇప్పటికైనను ఆరోగ్య శాఖాధికారులు మేలుకొని యీ వ్యాధి నివారణకు తగిన చర్యలను తీసికొనగలరని ఆశించుచున్నాము. అన్నిటికన్న ముఖ్యమైనదినీటిసరఫరా. కలరా క్రిమిరహిత జలము ప్రజలకీయవలసిన బాధ్యతను అధికారులు గుర్తించవలసి యుండును. కూరగాయలు, పండ్లు మొదలైన ఆహారపదార్థాలు కలరా క్రిమి ప్రభావమునకు గురికాకుండు యేర్పాటులు జరుగవలసియుండును. కలరా నివారణ టీకాల విషయములో గూడ అధికారులు తమ బాధ్యతను సకాలములో సక్రమముగా నిర్వహించి నగరములో కలరా వ్యాధి వ్యాప్తిని నివారించుటకు తగు చర్యలను తీసికొనగలరని మేము ఆశించుచున్నాము.

అమరవీరుల దినం

మెదక్, ఫిబ్రవరి 5

జనవరి 30న మెదక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమరవీరుల దినసందర్భమున ఉదయం 11 గంటలకు 2 నిమిషాల మౌనము పాటించబడింది. ఉపాధ్యాయ విద్యార్థినులు అఖండసూత్ర యజ్ఞము ప్రార్థనలు నిర్వహించారు. సాయంత్రం పాఠశాలలో జరిగిన బహిరంగసభ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామకృష్ణారావు అధ్యక్షతను జరిగింది. ఉపాధ్యాయ విద్యార్థి శ్రీ టి. నారాయణదాసు సర్వోదయ ప్రార్థనను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గాంధీజి నిర్మాణాత్మక కార్యక్రమముపట్ల ఉపాధ్యాయులు శ్రద్ధచూపాలని అర్థించారు. వరంగల్ సాహితి సమితి తరపున శ్రీ టి. సుబ్బారావుచే రచించబడిన గాంధీజీ అమరవధ, పుస్తకప్రతులను ఉచితముగ విద్యార్థులందరికి శ్రీ కె. రామారావు అందచేశారు. స్థానిక మెడికల్ ఆఫీసర్ శ్రీ మీర్ సిరాజుద్దీన్ అహమ్మద్ పాఠశాలలో ప్రథమ చికిత్సా తరగతులను జాతీయ రక్షణ కార్యక్రమ భాగంగా ప్రారంభించారు.

మెదక్ లో రిపబ్లికు దినోత్సవము

సికింద్రాబాదు, ఫిబ్రవరి 5

ఇచటికి 18 మైళ్ళ దూరముననున్న మెదక్ లో జనవరి 26న రిపబ్లికు దినోత్సవ సందర్భములో మున్సిపల్ కార్యాలయములో గ్రామ స్వచ్ఛంద సైనికదళము, లేబర్ బ్యాంకులకు ప్రారంభోత్సవము మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ యల్. జగదీశ్వరయ్య కావించారు. తహశీల్ లో తహశీల్దార్ శ్రీ డి. లక్ష్మణ్ రావు, సమితి బ్లాకు కార్యాలయములో సమితి అధ్యక్షులు శ్రీ యస్. వెంకట్రామారెడ్డి, గాంధీ విగ్రహము, అనుపత్రి కోఆపరేటివు సొసైటి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల మాధ్యమిక పాఠశాలల మున్నగుచోట్ల వజాకోత్సవములు జరిగినవి. ప్రభుత్వ జేన్కిన్ టెయినింగ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రామకృష్ణారావు త్రివర్ణ పతాక ప్రతిష్ఠను కావించుచు ఉపాధ్యాయులు దేశరక్షణ పట్ల తగునాయకత్వము వహించాలనిరి. హైదరాబాదులోని కాలికల పాలిటెక్నికు విద్యార్థినులు, ఉపాధ్యాయబృందము, ప్రిన్సిపాల్ శ్రీ నలదుర్గర్ నాయకత్వమున జేసికు ప్రెయినింగ్ పాఠశాలను సందర్శించి రిపబ్లికు దినోత్సవములో పాల్గొన్నారు.

గాంధీజీ బోధామృత సారం

ఒకే వ్యక్తిగాని వేరు వేరు వ్యక్తులుగాని, జీవితంపట్ల రెండువిభిన్నదృక్పథాలను పట్టుదలతో అవలంబించడం కద్దు. ఒకటి దుష్టుడు తలక్రిందులుగా తపస్సు చేసినా తన ప్రవృత్తి మార్చుకోలేదన్నది. రెండవది ప్రతి వ్యక్తీ ప్రకృతి సిద్ధంగా అంతో ఇంత సజ్జనుడూ, సరసుడు అన్నది. సరియైన విధానం అవలంబించి ప్రయత్నిస్తే ఎదుటి వ్యక్తిని దుష్ట మార్గం నుంచి సన్మార్గానికి మళ్లించ వచ్చునని ఈ రెండవ దృక్పథంవారి అభిప్రాయం గాంధీజీ ఈ దృక్పథాన్ని గట్టిగా విశ్వసించేవారు.

ఆయన అధికతి బోధనా చరణాలన్నింటికీ ఇదే మూల సూత్రం. తాను ఆచరించనిది ఏదీ ఆయన బోధించేవారు కాదు. నీవు ఎంత ప్రయత్నం చేసిన ఎదుటి వ్యక్తిని దృక్పథాన్ని ఆమోదించినప్పుడు నీదృక్పథం చెల్లుబడి కావడం అత్యవసరమైనప్పుడు సందర్భానుసారంగా సత్యాగ్రహాన్ని అవలంభించి నిన్ను నీవు లక్ష్యసాధనలో సంకష్టసష్టాలకుగురి చేసుకోవాలని గాంధీజీ మనకు బోధించారు లక్ష్యం కోసం నీవు పడే బాధ భరించే నష్టాన్ని బట్టి ఆ లక్ష్యంలో నీకు గల నమ్మకం చిత్తశుద్ధి రుజువవుతాయి. ఈ విధంగా పడిన వేదన, యాతన ఎదుటి వ్యక్తి స్వార్థాన్ని గర్వాన్ని తేదా మూర్ఖత్వాన్ని కరగించివేస్తాయి.

నచ్చజెప్పి వప్పించడం వాద ప్రతివాదాలు ఇవి విఫలమైనప్పుడు బలప్రయోగానికి దిగడం ఒక్కటే మార్గాంతరమని నమ్ముకున్న రోజులలో గాంధీ మహాత్ముడు ప్రపంచానికి ఈ సత్యాగ్రహ సాధనాన్ని ప్రసాదించారు. బలప్రయోగం హింసా సాధించగలిగినదంతా అంతేకాదు నిజానికి అంతకంటె ఎక్కువగానే సత్యాగ్రహం సాధించగలదని ఆయన దృఢ విశ్వాసం ఈవిధంగా సత్యాగ్రహమార్గాన సంఘర్షణకు దిగినప్పుడు ఉభయ పక్షాల మధ్యా విజయంఎవరిదైనా సామరస్యమే సిద్ధిస్తుంది. కాని బలప్రయోగంలో లక్ష్యసాధనకు దిగినప్పుడు మాత్రం వైరస్యం మిగిలితీరుతుంది సత్యాగ్రహ సాధనకి సత్ఫురుషుల విజయంలోనే పరిచేస్తుందనీ, దుష్టుల విషయంలో అదిమొక్కపోతుందనీ అన్న వాదాన్ని గాంధీజీ అంగీకరించలేదు ఈశ్వర సర్వభూతానాం హృద్దేశేంతిష్ఠతి అన్న హైందవ సూక్తిని గాంధీజీ విశ్వసించారు, ప్రతివ్యక్తి ప్రకృతి సిద్ధంగా సజ్జనుడేనని ఆతనిలోని ఆ మంచిని

మనం మేలుకొల్పాలనీ, మేలుకొలపనూ గలమనీ అన్న అభిప్రాయం హిందూ వేదాంతములోంచి పుట్టినదే,

ప్రతి జీవితంలోనుఆత్మసందర్శనం చేసుకొని ఈశ్వరుణ్ణి అన్నిటిలోనూ ఈశ్వరునిలోనూ చూడగల స్థాయికి రావాలంటే చిరకాలంపాటు క్రమశిక్షణను అవలంభించి నిస్సంగత్వం ఆత్మార్పణ బుద్ధి నిరంతరంగా అలవరుచుకోవలసి వుంటుంది. ఈ సత్యాన్ని మల ఋషులు ప్రాచీన కాలంలోనే నాటే చెప్పారు. అదిగున్న ధనంమాదిరిగా భూగర్భంలో నిక్షిప్తమై వుంది. దానిని మనం శ్రద్ధిదీసి వాస్తవగతం చేసుకోవాలి, అద్వైతం మనకు సంక్రమించిన విశిష్ట వారసత్వం కాని దానిని మనం ఇంకా స్వయంగా చేజిక్కుంచుకోలేదు. ఈ నిధిమీద ముగామనం ఎంత ఐశ్వర్యవంతులమో తెలుసుకోలేక దారిద్ర్యంతో, ఆర్తితో కుట్టుమిట్టాడుతున్నాం,

ఇంతటి గొప్ప వారసత్వం ఐశ్వర్యం ప్రపంచంలో మరే జాతికి సంప్రమించలేదు కాని దురదృష్ట వశాత్తు భారతదేశంలో ఈనాడు లౌకికజీవితంలో కన్పిస్తున్నంత ఆధ్యాత్మిక దారిద్ర్యం అంధత్వం ప్రపంచంలో బహుశా మరెక్కడా లేదు. భయ విద్వేషాలూ వైమనస్యం మన జీవితాన్ని దుఃఖ భాజనం చేసి వేస్తున్నాయి. మన పురాతన ప్రత్యేక వారసత్వాన్ని చేజిక్కుంచుకొని అనుభూతి తెచ్చుకొన్నట్లయితే ఈదుఃఖం భ్రమవలె భ్రమసిపోతుందిశాంతిసౌఖ్యాలుసార్వజనీనం అవుతాయి.

యస్తు సర్వాణి భూతాని ఆత్మన్యేవ అనుపశ్యతి
సర్వభూతేషు చాత్మానం తతోన విజుగుప్సతే

తనచుట్టూవున్న జీవజాలమంతా తనలోనే కనపడుతున్నట్టు తాను ఇతరులలో జీవిస్తునట్లు మనోనేత్రంతో దర్శించగలిగిన వ్యక్తికి భయవిద్వేషాలంటూ ఉండవేరవు. తనకు ఇతరులకూ మధ్య తాదాత్మ్యం సాధించగలిగినప్పుడు అన్నిభయములు అన్ని దుఃఖాలు మాయమవుతాయి.

యస్మిన్ సర్వాణి భూతాని ఆత్మైవ అభూత్ విజానతః
తత్రకో మోహః కః శోకః ఏకత్వం అనుపశ్యతః

మనం సాగిరిచవలసిన మహాభియాసం అద్వైతమనే గమ్యంకేసి: అంటే ఈశ్వరునికి ప్రతి వ్యక్తికీ తాదాత్మ్యాన్ని దర్శించగలగాలి. మాక్రకీత్యా తాను అద్వైతినేనని మన దేశంలో ఇంచుమించు అంతా అంగీకరిస్తారు. కాని సిద్ధాంతానికీ మన ఆచరణకూ మధ్యఉత్తర దక్షిణ ధ్రువాలకు ఉన్నంతఅగాధ.

ఈతాదాత్మ్య సిద్ధి ఎంతోదూరం ప్రయాణిస్తేనే కాని మనకు లభించదు కాని ఈసత్యాన్వేషణ యాత్రలో మనకు దగ్గరలోవుంటే మజిలీ మరోటి వుంది. కొంతశ్రమచేస్తే దానిని చేరుకోగలం. ఎవరిని ద్వేషిస్తామో ఎవరిని చూచి భయపడతామో అలాంటి వ్యక్తులతో సామభూతి ద్వారా తాదాత్మ్యం అలవరుచుకోవడమే ఈ మధ్యేమార్గపు మజిలీ. మనం, స్త్రీ పురుషులం, ఎంతో అసంపూర్ణులం, దోషపూరితులం. ఈశ్వరునితో తాదాత్మ్యం ఒక్కసారిగా మనం సాధించలేం. కాని ఇతరులను సానుభూతితో అవగాహన చేసుకోవడం అలవాటు చేసుకోగలం. అపోహలుగాని భయం కాని మనలను అవహించినప్పుడు అందుకు కారకులైనవారి హృదయంతో మనం ఏకీభావాన్ని తెచ్చాలి. ఇదే నిజమైన యోగం, తాము యోగులమని కాని తత్వశాస్త్రవేత్తలమని కాని చాటుకోకుండానే, సజ్జనులు అనేకులు వివిధ రంగాలలో నాడు కూడ ఇలాంటి యోగవిధానాన్ని అవలంబిస్తున్నారు. మన ప్రపంచం క్రూరమృగాలతో నిండిన కీకారణ్యంగా మారిపోకుండా కాపాడుతున్నది ఇలాంటి సజ్జనులే.

యస్సో అసౌ పురుష, సోహమస్మి

అడుగో అక్కడి వ్యక్తి, నేనూ ఒకటే. సూర్యమండలంలో వుండే ఈశ్వరుణ్ణే ఉద్దేశించి ఈమంత్రం చెప్పబడ్డాగా మామూలుగా వ్యాఖ్యానిస్తారు. కాని అది సూర్యమండలంలోని ఈశ్వరుణ్ణి గురించింది మాత్రమే కాదని నాఅభిప్రాయం. ఈభూమిమీద మన చుట్టూవున్న జీవకోటిలో ప్రతిఒక్క దానికీ అది అన్వయిస్తుంది. అదిగో ఆవ్యక్తి, ఉన్నాడే, అతడూ నేనూ ఒకటే. ఏదైన వస్తువును అడ్డరి మురిదు పెట్టినప్పుడు దాని ప్రతిబింబం కనబడినట్లుగానే, అవి రెండు సరూపం అయినట్లుగానే మనచుట్టూవున్న అందరికీ మనకూ మధ్య విడదీయరాని సారూప్యత వుంది. మన జీవితంలో అనుక్షణం సానుభూతినీ అవగాహనను అలవరుచుకొని వ్యవహరించడం నేర్చినట్లయితే, ఈపరమార్థం, ఈపెన్నిధ్యాం మన చేజిక్కుతుంది. ఈపరమార్థాన్ని గ్రహించినప్పుడు అన్ని భయభ్రాంతులు విరిసిపోతాయి. ఈసత్యాన్వేషణకుయోగాసనాలు కాని నిరంతర అధ్యయనం కాని ఉపకరించవు. అనుక్షణం సమత్వాన్ని సాధించడం సానుభూతి అలవరుచుకోవడం, వివేచన చేయడం వీటి వల్లనే ఈగమ్యాన్ని మనం చేరుకోగలుగుతాం.

(శ్రీమాన్ రాజాజీ రేడియో ప్రసంగం నుండి)

కలం స్నేహితుల రాష్ట్ర సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 5

కాలవిహారం (కలం స్నేహితుల సంఘం) ద్వితీయ వార్షికోత్సవం గత నెల 26వ తేదీన రిపబ్లికు దినోత్సవంతో పాటు విజయవాడ మెడికల్ ఎసోసియేషన్ హాలులో జరిగింది. శ్రీ మోదుకూరి జాన్సన్ (అడ్వకేట్: తెనాలి) గారు అరిడా నెగురవేశారు. కుమారి టి. ఉమాదేవి (తెనాలి) సంగీతాలాపం ఆలపించారు. శ్రీ విజయమూరి రామమూర్తి రిపబ్లికు దినోత్సవ ప్రాశస్త్యాన్ని వివరించారు.

విజయవాడశాఖ నిర్వహించిన సమావేశానికి శ్రీ కె. వి. రాధాకృష్ణయ్య అధ్యక్షత వహించారు. కుమారి యస్. యల్. నిర్మల వచ్చిన వారికి స్వాగతమిచ్చారు

శ్రీ వల్లూరి రామారావు సభ్యులను పరిచయం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, కుమారి ఎ. సరస్వతి, ఫిలిప్పైన్స్ ఎంబసీ. టి. యస్. రామారావు తదితరులుపంపిన సందేశములను శ్రీ విజయమూరి రామమూర్తి సమర్పించారు.

వింతలు: విశేషాలు:

బలవడం-ఒక మానసిక వ్యాధా?

సంతోషం సగంబలం అంటారు. అలాగే అంగ్లంలో సవ్వితే బలుస్తామంటారు. కాగా నేటి వైద్యులు బలవడానికి మక్కువగా భోజనం చేయడంగాని, విపరీతపు ఉల్లాసం, సంతోషం అవసరం లేదని ఉద్ఘాటిస్తున్నారు. లావుగా అవడం నిజంగా బలరాహిత్యమని, అది ఒక వ్యాధి లక్షణమనీ వారంటారు.

బలవడం లేదా లావుగా అవడం, తిండి ఎక్కువగా తినడంవల్ల సాధారణముగా కల్గుతుంది. లావు అయిన కొద్దీ వారికి భోజనాభిలాష ఎక్కువ అవుతుంది. వారెంత ప్రయత్నించినా ఆవాంఛని ఆపుకోలేరు వారిలో కొందరు ఏవిచారమో కల్గితే అసలు భోజనం మానివేసి బరువు తగ్గించుకుంటారు. మరి కొందరు తమ విచారం మరిచిపోడానికి మరింత తినడం తాగడం ప్రారంభిస్తారు. సంతుష్టికరమైన భోజనం మానసిక తృప్తికల్గచేస్తుందనడం నిర్వివాదాంశం. అందుకనే రాజకీయ మంతనాలలోనూ, వాణిజ్య సంస్థల బేరసారాలలోనూ అతి సంతుష్టికరమైన విందులు ఏర్పాటుచేస్తారు. అయినా వాటికి కూడా తినే వారికొక పరిమితి ఉండాలి.

భోజనాపేక్ష అదుపు క్రిందపెట్టడం కష్టం-:

మెదడులో కల్గిన పరిణామాలవల్ల కొందరిలో భోజనాపేక్ష. కాంక్ష పెరిగి పోతుంది. పశ్చిమ జర్మనీలో పుపర్ టాల్ ఆస్పత్రి డైరెక్టరు అలగ్జాండరు స్టెర్న్ తన పరిశోధనల వల్ల బలపడం భోజన కాంక్ష అరికట్టలేకపోవడం వల్లనే కల్గుతోందని అభిప్రాయపడ్డాడు. ఇదంతా అవ్యక్తి సైకికలోపం వల్ల కల్గేది కాదు. అతని స్నేహితులు. బంధువులు అందరూ భోజనం తగ్గించుమని పోరుతోనే ఉంటారు. కాగా అతని మనసులో కల్గిన ఆ విపరీతపు ఆకలిని. దానికి గల భౌతికమైన కారణాలు కనిపెడితే తగ్గించవచ్చు.

ప్రొఫెసర్ స్టర్న్ యీ సిద్ధాంత నిరూపణకోసం కొన్ని ప్రయోగ చరణలు సాగించాడు ఆంతువులకి మెదడులో ఒక ప్రాంతంలో అధికమైన స్పందనలు కల్గచేసి చూశాడు. దాని వల్ల అవి తిండి అధికంగా తిని తెగబలవడం ప్రారంభించాయి. అయినా అవి విషాదమో, విచారమో కల్గినప్పుడు మాత్రం మనుష్యులలో కొందరివలె మరింత తినడానికి బదులుగా తిండి నిరాకరించేవి. శస్త్ర చికిత్సద్వారానో, లేదా ఎలక్ట్రిక్ సూదులతోనో, మెదడులో వున్న ఒక పదార్థాన్ని ధ్వంసం చేసినట్లయితే అవితిండి ఎక్కువతినేవి. ఆకలితీరడం అనేదిలేక సంతుష్టి పొందక, విపరీతంగా తింటూ కొద్ది వారాలలో బాటి బరువు రెండింతలు పెరిగింది. మెదడులో నాశనంచేసిన ప్రాంతం దేనికి కావల్సిన ఆహారం తీసుకోగానే మనిషిలోనూ, జంతువులోనూ, సంతుష్టి కల్గచేయడానికి ప్రేరేపించిన ప్రాంతం. దాని పరిసరాలలోనే, మెదడులో, అసలుభోజనమే నిరాకరించేటట్టు చేసే ప్రాంతం ఉంది. దానికి విచారం చేతనో, విషాద సంఘటనల వల్లనో స్పందనలు కల్గినప్పుడు అది ఉత్తేజితమై జంతువుల తిండి మానివేస్తాయి.

కాగా మనిషివిషయములో యీ ప్రయోగచర్యలు జంతువులలో సాగించినట్లు చేయడము సాధ్యము కాదు. అయినా మనుష్యులలోకూడా బలవడం మెదడు పైన భౌతిక కారణాలవల్ల కల్గుతూ వుంటుంది. మనస్సుకి, తీవ్రమైన దుఃఖంగాని యితర విచారకరమైన విషయాలవల్లగాని లావయిన కేసులెన్నో ఉన్నాయి. ప్రొఫెసర్ స్టెర్న్ సిద్ధాంతము ప్రకారము కొందరు, కుటుంబములో తరతరాలుగా వస్తున్న అలవాట్లవల్ల లావు అయే అవకాశాలున్నాయి. కాని యీ విధముగా లావు అవడము కూడా మనస్సుమీద అనేక బాహ్య పరిస్థితుల ప్రభావము వల్ల కల్గుతుంది చాలామంది యువతులు పిల్లలు పుట్టిన తర్వాతలావుఅవడముచూస్తూ వుంటాము. దీనికి కారణం శిశువు జన్మించినప్పుడు తల్లి దేహంలో కలిగే అనేక మార్పులు మనస్సు పైన వాటి ప్రభావము, కారణము, ఇదే విధముగా శస్త్రచికిత్స జరిగిన తర్వాత చాలామంది లావవడం జరుగుతుంది. ఏదైనా తీవ్రమైన మానసిక ఆందోళన లేదా ఆఘాతం మొదలయినవికూడా మనిషి లావు అవడానికి దోహదం

అనంతరం శ్రీ యమ్. జాన్సన్ కె. ప్రభాకరరావు. టి. ఉమాదేవి. బి. టి. పద్మినీదేవి లలిత సంగీతం పాడారు. శాంతికేప్ వారి కుమార్తెలు కుమారి శ్యామ సోనులు—సి హెచ్. స్వయంప్రభ సరోజలు నృత్యంచేసారు. తదనంతరం "దేశం కోసం" "ఉద్ధారకులు" అను నాటకాలు ప్రదర్శించారు.

శ్రీ ముళ్ళపూడి సత్యనారాయణరావు తమ వందన సమర్పణలో కార్యక్రమ విజయ సాధకులు కృషిచేసిన సభ్యులను- కార్యక్రమములకు విచ్చేసిన పెద్దలకూ పిన్నలకూ కృతజ్ఞతలు తెలిపారు.

గతసంవత్సరం రిపబ్లిక్ దినోత్సవాలలో ఢిల్లీలో జరిగిన ఇంటర్ సర్కిల్ కాంపిటిషన్‌లో ఆంధ్ర ప్రదేశ్ ఎన్. సి. సి. కెడెట్లు గెలచిన బ్యానర్ మరియు కప్‌లు

అతిగా మద్య సేవనం వల్ల ఫలితం

హైదరాబాదు, ఫిబ్రవరి 5

కెమికల్ ఎగ్జామినర్ కార్యాలయములోని ఫ్యూస్ వైద్యబాధ్ అనే 27 యేండ్ల యువకుడు నిన్న ఉదయము మరణించాడు. అతను మరణించుటకు గల కారణాలను గురించి హైదరాబాదు జిల్లాలోని పహాడీషరీఫ్ పోలీస్ అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు. పోలీస్ అధికారులకు అందిన సమాచారము ప్రకారం వైద్యబాధ్ తన కుటుంబ సభ్యులతో కలసి మీర్ ఆలం ట్యాంక్ ప్రాంతానికి వెళ్ళాడని తెలుపబడినది, వైద్యబాధ్ యీ నెల 1న కల్లు త్రాగిన పైకిలు మీద ఇంటికి తిరిగి వస్తుండగా క్రింద పడుట వల్ల తలపైన గాయాలుతగిలాయని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చబడ్డాడని తెలుస్తున్నది. తలకు తగిలిన గాయాల వల్ల నిన్న ఉదయము అతడు ఆస్పత్రిలో మృతి చెందాడు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కాదిర్ పంచాయతీ జరిపి, పరీక్ష నిమిత్తము శవాన్ని ఆస్పత్రికి పంపారు.

వైద్యశాస్త్రం సర్జరీల అభివృద్ధి

సౌకర్యాల లోపం ఎదురవుతున్నట్లు రాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5

వైద్య శాస్త్రాన్ని, సర్జరీని తగు సౌకర్యాలతోపాటు అభివృద్ధికి తేవడానికి శాంతియువకులు యువతులు గుకుతరంపాఠము నిర్వహిస్తారని తన నమ్మకం విశ్వసిస్తున్నట్లు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు ప్రకటించారు

మన శాంతియువకులకు మేధాశక్తి ఉంది. సామర్థ్యము ఉంది. అయినప్పటికీ నవీన వైద్య శాస్త్రము, సర్జరీ అభివృద్ధిచెందక పోవడానికి సౌకర్యాలు లోపమే కారణమని రాష్ట్రపతి అన్నారు.

ఆలిండియా మెడికల్ సైన్సు ఇన్స్టిట్యూట్ రజతోత్సవము స్నాతకోత్సవములో పాల్గొనగా రాష్ట్రపతి డా. రాధాకృష్ణ ఇవాడు ప్రజారోగ్య వ్యవహారాలకు ప్రధానస్థాయి దేయర్పడినదని మనకు జ్ఞానమైనంత చేస్తున్నప్పటికీ ఇంకా సాధించవలసింది చాలా ఉన్నదని పేర్కొన్నారు.

ఈస్థాయికి రావడానికి రాజకీయ జమ్యుకార్ ఆధ్యక్షత వహించారు.

అఖిలభారత మెడికల్ సైన్సు ఇన్స్టిట్యూట్ కు విశ్వ విద్యాలయస్థాయి ఉంది.

ప్రధాని శ్రీ నెహ్రూ, ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ ప్రభృతులు హాజరయినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘము

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘము ఫిబ్రవరి 14వ తేదీన గురువారము సాయంత్రము 4 గంటలకు అసెంబ్లీ హాలులో సమావేశమవుతుంది. 1962వ సం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు (పబ్బాటు-) బిల్లును ప్రాంతీయసంఘము, ఉపసంఘాల నివేదికలను యీ సమావేశములో పరిశీలిస్తుంది. అవసరమైతే ఫిబ్రవరి 15 వ కూడా స

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

దినుక నుదాహరించిన పనులకు 28-2-1963 మధ్యాహ్నం 12-0 గం॥ వరకు అందునట్లు నిర్ణీతఫారములో టెండర్లు కోరబడినవి.

	పని యొక్క అంచనా విలువ	కోరబడిన డిపాజిట్
	ఖరీదు:	పైకం:
రఘునాథ్‌పల్లి-మనవురంల మధ్యన శ్రీపింగ్ స్లేపర్ పర్యాటు.	రు. 1,08,000/-	రు. 2,700/-

పని పారంభించుటకు ఆర్డర్లు పొందిన తేదీనుండి 9 నెలల లోపున పని పూర్తి చేయవలెను. ఇతర వివరములు, టెండరుఫారము: రు. 2/- ఖరీదు చెల్లించిన డివిజనల్ సూపరింటెండెంట్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

టెండరు ప్రకటన

1963-64- (1 వ ఏప్రిల్ 1963 నుండి 31 మార్చి 1964 వరకు) సం॥ లో రాజేంద్రనగర్ లోని పశుపోషణ, పాలకేంద్రం, ఉన్ని పారిశ్రమిక లేబొరేటరీలకు, పశువులు గొర్రెలు, కోళ్ల ఆహారానికి అవసరమైన పదార్థాలను సరఫరాచేయడానికి సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. 1963 ఫిబ్రవరి 27 వ తేది బుధవారం ఉ. 11 గంటల వరకు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ పశుపోషణశాఖ డైరెక్టరు కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి అదేరోజు సా॥ 3 గంటలకు తెరువబడతాయి. టెండరు ఫారాలు అవసరమైన ఆహారాల పదార్థాల వివరాలను రాజేంద్రనగర్ లోని పశుపోషణ, పాలకేంద్రం సూపరింటెండెంటు కార్యాలయం నుండి పొందవచ్చు. దీనికై ప్రతిసెట్టుకు రు. 5-10 న. పై. చెల్లించాల్సిఉంటుంది. టెండరు ఫారాలను ఇతరులపేర మార్చివీలుపడదు. టెండరు విలువను వాపసు చేయడం జరగదు.

(సం.) యమ్. యస్. ఆర్. ఆంజనేయులు,
సూపరింటెండెంటు
పశుపోషణ పాలకేంద్రం, రాజేంద్రనగర్,
హిమాయత్‌సాగర్, పోస్టు.

సెంట్రల్ రైల్వే (విద్యుత్ శాఖ)

టెండర్ నోటీస్

డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనులకు సీలు టెండర్లు కోరుచున్నారు. టెండర్లు 28-2-1963 మధ్యాహ్నం 1-00 గం॥ వరకు తీసుకొని అదే రోజు సా॥ 3-00 గం॥ తెరువబడును.

క్రమ సంఖ్య	వివరములు	టెండర్ నెంబరు	డిపాజిట్ పైకము
	పూర్ణ, లోకోఫోర్‌మన్స్ ఆఫీసు స్టోర్స్, పైప్ ఆఫీసు, క్వార్టర్స్‌కు విద్యుత్ ఏర్పాట్లు.	SC/L/T/4/SB/63	రు. 150/-

టెండర్ ఫారములు: ప్రతిదానికి రు. 5/- (పోస్టల్ ఛార్జీలతో సహా) నగదు లేక మనియార్డర్‌ద్వారా చెల్లించి (వాపసు యివ్వబడదు) డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌నుండి 27-2-1963 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు పొందవచ్చును.

టెండర్ నోటీసు

గద్వాల మున్సిపల్ ఆఫీసు భవనము కట్టుటకు గాను, మరియు అందు కర్రపనికి సీలువేసిన టెండర్లు విడి విడిగా 22-2-63 తేది సాయంకాలము 3 గంటల వరకు రిజిష్టరు కాబడిన కంట్రాక్టరులు, కంపెనీల నుండి తీసికొనబడును. టెండరు షరతులు షెడ్యూల్సు పది రూపాయలు (రు.10/-) మున్సిపల్ ఆఫీసులో చెల్లించి పొందవచ్చును. ఎస్టిమేటు మొత్తం రు. 50,240/- ఇతర వివరములు వ్రాసి తెలుసుకొనగలరు.

కె. శేషయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

అమెరికా సమాచార శాఖ మరియు
ఆంధ్రప్రదేశ్ ప్రజా రక్షణ సంఘం నిర్వహిస్తున్న

రాబర్ట్ జాఫరీబ్యాలేప్రదర్శనలు

(ప్రఖ్యాత అమెరికన్ నృత్య బృందం)

రవీంద్ర భారతిలో

1963 ఫిబ్రవరి 6, 7 తేదీలలో

ప్రతిరోజు సాయంత్రం 6-30 గంటలకు

ప్రవేశ రుసుము:- ఫిబ్రవరి 5, 6 తేదీలు: రు. 15/- రు. 10/- (రిజర్వుడు), రు. 5, రు. 2
ఫిబ్రవరి 7: రు. 3/- రు. 2/- (విద్యార్థులకు మాత్రమే).

టిక్కెట్లు దొరుకు స్థలములు:-

అమెరికన్ కల్చరల్ సెంటర్-	ఫోన్: 4448
రవీంద్ర భారతి థియేటర్-	,, 33674
ఎ. పి. నాట్యసంఘం 6549, రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్-	,, 72284

ఈ ప్రదర్శన సంపూర్ణ ఆదాయం భారత రక్షణ నిధికి విరాళంగా ఇవ్వబడుతుంది.

"అద్భుతమైన సృజనాత్మక ప్రదర్శనం" —ది న్యూయార్క్ టైమ్స్

హైదరాబాద్

405.4 మీ (740 కిలోసై)

గురువారం ఫిబ్రవరి 7

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి క్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 వార్తలు, 7-15 వస్తుతాంశము, 7-30 విజయవాడవలె, 7-30 శాస్త్రీయ గానం, 7-45 భక్తి సంగీత్, 8-00 అం॥-వార్తలు, 8-15 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 శ్రామికులకార్యక్రమము, కదంబకార్యక్రమము, సమర్పణ: రైల్వేవర్క్‌షాపు శ్రామికులు, 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30 లలిత్ సంగీత్: జాతీయగీతాలు, 1-40 హిందీ-వార్తలు, 1-50 తెలుగు-వార్తలు, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ॥-వార్తలు, 2-30 హైదరాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-10 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తెలుగు-వార్తలు, 7-15 సంగీత శ్రోతలకు, 7-30 ఉ॥-వార్తలు, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 అంతాక్షరి: ఆంధ్రాఖయాల్, 8-55 వస్తుతాంశము, 9-00 అం॥-వార్తలు, 9-15 ఢిల్లీ నుండి రిలే, 10-00 అంతాక్షరి: ఆంధ్రాఖయాల్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగు-వార్తలు, 7-15 పేట్ విశేషం, 7-30 దేశభక్తి గీతాలు, 7-35 కర్రాఉమామహేశ్వరరావు, 8-00 అం॥-వార్తలు, 8-10 కారుకురిచి అరుణాచలం, బృందము: వాద్యవ్రాయం, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లాస్యగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు శాస్త్రీయ గీతము: కిరాతార్జునీయం పి. రాధాకృష్ణమూర్తి, సంగీత పాఠము, 12-10 మాధ్యమిక పాఠశాలలకు, 12-30 శ్రామికులకార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30 లలిత్ సంగీత్: జాతీయగీతాలు, 1-40 హిందీ-వార్తలు, 1-50 తెలుగు-వార్తలు, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ॥-వార్తలు, 2-30 హైదరాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-10 ఉర్దూలో కార్యక్రమము, 7-00 తెలుగు-వార్తలు, 7-15 సంగీత శ్రోతలకు, 7-30 ఉ॥-వార్తలు, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 అంతాక్షరి: ఆంధ్రాఖయాల్, 8-55 వస్తుతాంశము, 9-00 అం॥-వార్తలు, 9-15 ఢిల్లీ నుండి రిలే, 10-00 అంతాక్షరి: ఆంధ్రాఖయాల్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రష్యాకు చైనా నుండే అధిక ప్రమాదావకాశం

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ అడినోవర్ అభిప్రాయం

బాన్, ఫిబ్రవరి 6

ముప్పుదిరు రష్యాకు పాశ్చాత్య రాజ్యాల మంచి గొప్పప్రమాదాలు చైనా నుండే వారిపిల్లలవని చైనాతోవస్తుతిన విభేదాలవల్ల రష్యాకు అనగత మైఉండాలని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ కోన్రాడ్ అడినోవర్ అన్నట్లు తెలుస్తున్నది.

"1962 లో జర్మనీ విభాగం" అను ప్రభుత్వనివేదికకు కోన్రాడ్‌అడినోవర్ ముందుమాట వ్రాస్తూ పాశ్చాత్య రాజ్యాలు శిమని శాము మోపగించు కోరాదని చైనా-రష్యా విభేదాలవల్ల ప్రపంచానికి కమ్యూనిస్టు ప్రమాదము తగ్గిట్లు భావించరాదనీ కూడా పేర్కొన్నాడు.

ఈశ్వరానంద కళాసమితిచే "అపరాధి" ప్రదర్శన

హైదరాబాద్, ఫిబ్రవరి 6

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి అధ్యక్షతన సుప్రసిద్ధ ఈశ్వరానందకళాసమితిచే శ్రీ కొడాలి గోపాలరావు రచించిన "అపరాధి" అను నాటకము రవీంద్ర భారతిలో జనవరి 27వ ప్రదర్శింపబడింది. శ్రీ జి. గోవర్ధన్ స్వాగత వచనాలు పలికారు. తమకు ఈశ్వరానంద కళాసమితిలో ఉన్న పరిచయాన్ని శ్రీమతి సదాలక్ష్మి ప్రస్తావించి సమితి నడుపుతున్న కళాసేవను ప్రశంసించారు. ఈనాటి దేశ కాలపరిస్థితులను వాటిని దుర్వినియోగపరుచుటకు గాను ప్రజల కర్తవ్యమును ఆమె తెలిపారు. అపరాధి నాటకములోని జానకిరామయ్య, దానయ్యలాంటి పాత్రలు అనుదినము మనచుట్టూ సమాజములో తిరుగుతున్నాయని జానకిరామయ్య, (ఎస్. కుమారస్వామి) నటించుచుండగా ప్రత్యక్షముగ జరుగుచున్నవన్ని దేశములోనుండి పేర్కొనుల హృదయాన్ని కరిగించి దుఃఖాబ్ధిలో ముంచివైచినదని ఆయా పాత్రధారులు మనచిత్రముగా నటించారని కళాకారులందరిని ఆమె అభినందించారు.

అపరాధి నాటకములో పాల్గొనిన నటీనటులు: శ్రీ యుతులు ఎస్. కుమారస్వామి, యం. సదానందం, యం. జానకీనాథ్‌రావు, యం. మద్దిరెడ్డి, ప్రభాకర్, జి. ఓంకార్, యం. చక్రపాణి, ఎస్. వెంకటేశ్వరరావు, టి. లింగమూర్తి, కుమారి లక్ష్మీదేవి దర్శకులు: శ్రీ యస్. కుమారస్వామి, నేపథ్యగాయకులు పి. మణీల, ఆర్కెస్ట్రా: భాగవతలియం నృత్యదర్శకులు: ఎస్. సుజ్ఞానిదేవి, నృత్యం: కుమారి శోభ, కుమారి సుగుణ, కుమారి భారతి, అలంకరణ: వై. వి. రాజారావు.

అంకారా విమాన ప్రమాదం

మృతులసంఖ్య 81కి పెరుగుదల

అంకారా, ఫిబ్రవరి 6

గత శుక్రవారము నాడు ఇక్కడ తటస్థించిన విమాన ప్రమాదములో మృతి చెందినవారి సంఖ్య నిన్నటికి 81కి పెరిగింది. ఈ ప్రమాదములో గాయపడ్డ 82 మందిలో 80 మందికి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు విమాన ప్రమాద బాధితుల జాబితాలో తెలుపబడినది. మృతిచెందిన వారిలో 87 మందిని మాత్రము గుర్తించటం జరిగింది. శనివారమునాటికి మృతుల సంఖ్య 78 అని ప్రకటించబడినది. టర్కీరాజధాని నగరములో గత శుక్రవారము నాడు 3 విమానాలు ఒక దానికొకటి ఢీకొనటమువల్ల ఈ ప్రమాదము సంభవించింది.

మహాపురుషులు: మదనమోహన మాలవ్యా, 12-10 భారతదేశము. వైవాహికము: రూపకము (తెలుగు), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 తె. కృష్ణమాచార్యులు: వయోలిన్, 1-30 మణిమాల. విభిన్నప్రాంతముల సంగీతము. 1-40 హిం॥-వా, 1-50 తె॥-వా, 2-00 వార్తావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, ప్రబోధగేయము, పరివంగడాలు: అధికపంటదిగుబడి- సాంప్రదాయక వ్యవసాయము రత్నకుమార్ చౌదరి, భాగవతము నుండి పురాణ కాలక్షేపం, పెద్దాపురం వారభూషణం, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె॥-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, ఇది మా వారి రూపకం, దేశభక్తి గేయాలు, 7-30 ప్రసంగం, 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతము, 8-55 వస్తుతాంశము, 9-00 అం॥-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 10-00 సంగీత రూపకము నుండి పాటలు, 10-15 నవ తరగ, అం॥-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.



ఇండియన్ నేషనల్ థియేటర్ అధ్యక్షుడు శ్రీ బుర్రా వెంకట సుబ్రహ్మణ్యం రు. 501 చెక్కును రక్షణనిధికై సమాచారమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు అందజేస్తున్నప్పటి చిత్రం

దేశోద్ధారక సూచీగ్రంథాలయం

స్వర్గీయ అళ్వారుస్వామి స్మారక చిహ్నంగా నిర్వహించాలని సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 6

డా॥ వి. రామరాజు ఇలా వ్రాస్తున్నారు:

శ్రీ వట్టికోట అళ్వారుస్వామి కీర్తిశేషులయి అప్పుడే రెండేళ్లు గడచినవి. ఆయన స్థాపించిపోయిన దేశోద్ధారక గ్రంథమాల ఆగిపోయింది. దేశోద్ధారక సూచీగ్రంథాలయము మాత్రం కొనఊపిరితో ఉంది. ప్రభుత్వమో, సంస్థలో ఆ గ్రంథాలయాన్ని రక్షించలేకపోతే దానిని కూడా మెల్లగా ఎలుకలూ, చెదలూ భక్షిస్తవి. మిత్రులు సూత్రము దాన్ని ఉద్ధరించలేరని తేలిపోయింది.

తెలుగుదేశానికి ప్రజలకూ, సంస్థలకూ సేవచేసిన చాలామంది మహాపురుషుల జీవితాలపటమే కీ. శే. వట్టికోట అళ్వారుస్వామి జీవితముకూడా అనేక కష్టనష్టాలతో ఒడుకుదొడుకులతో గడచింది. నల్లగొండమండలములో ఒక నిరుపేద శ్రీ వైష్ణవ కుటుంబములో శ్రీ అళ్వారు 1914లో జన్మించారు. చిన్నతనములోనే తండ్రిగారిని పోవటం వల్ల శ్రీ అళ్వారుస్వామికి చదువు సంధ్యలు మొదట్లో పట్టుబడలేదు. ఉదరపోషణకయి ఎట్లాగో హైదరాబాదు చేరుకున్నారు. పాచకుడుగా హోటల్ సర్వరుగా కొంతకాలము దైన్యజీవనము గడచింది. అప్పుడే ఆయనలో చదువుకోవాలనే ఆకాంక్ష ప్రబలమైనది. స్వయంకృషితో శ్రీ అళ్వారు చదువుసాగించారు. ఇంతలో గోలకొండ పత్రిక, కీ॥ శే॥ సురవరం ప్రతాపరెడ్డిగారల ప్రాపులభించింది. అటుతర్వాత ఆంధ్రమహాసభలో సేవ చేసిన ప్రముఖకార్యకర్తగా రూపొందినారు. ఆరోగ్యవంతునికి తిన్న అన్నమంతా జీర్ణమైనట్లే శ్రీ అళ్వారుస్వామికి చదివిన చదువంతా ఒంటపట్టింది. దానికితోడు ప్రజల ఉద్యమాలు నిర్వహించి సమకాలీన పాంఘిక రాజకీయజీవితములోని లోతులు గ్రహించి చక్కని రచయితగా తయారయినారు. కమ్యూనిస్టుపార్టీలో చేరి తెలంగాణాపోరాటములో ప్రముఖపాత్ర వహించి రెండు పార్లు (1942, 1946) కీర్తిశాల కారాగార వాసాలను అనుభవించారు. జైలు నుండి బయటికి వచ్చిన తర్వాత పార్టీ సంబంధము విడిచి కేవలము విరాడంబరంగా, నిర్మాణాత్మకముగా సాహిత్య రాజకీయ చైతన్యానికయి ఎప్పుడో స్థాపించిన దేశోద్ధారక గ్రంథమాలను పునరుద్ధరించి క్రొత్తగా దేశోద్ధారక సూచీగ్రంథాలయాన్ని స్థాపించినారు. గ్రంథమాల పక్షాన పదులసివదులు ముఖ్యమైన పుస్తకాలు ప్రచురించినారు. తెలుగు, ఇంగ్లీషు ఉర్దూ భాషా పత్రికలు, పాఠకపుస్తకాలు చాలా విలువయినవి సేకరించి గొప్ప రిఫరెన్స్ లైబ్రరి ఏర్పరుచేసినారు. ఆ గ్రంథాలయము ఈ ప్రాంతపు సాహిత్య పరిశోధకుల కెందరికో చాలా ఉపకరించింది. ఎచ్చటా లభించని ఎన్నో పత్రికలు ఇప్పటికీ ఆ గ్రంథాలయములో ఉన్నవి.

గ్రంథమాల పక్షాన ఇతరుల గ్రంథాలు, పంపకాలు, ప్రచురించుచేశారు. మహాపురుషులూ జయంతులు, వర్ధంతులూ, సన్మానాలు ఏటేటా జరిపేవారు. శ్రీ అళ్వారుస్వామి తమ ప్రగాఢమైన అనుభవాలు ప్రోది చేసుకొని గొప్పరచయితగా తయారయినారు. తమ వాస్తవికానుభవాలతో "తైలు తోవల" అనే కథల సంపుటి, "ప్రజల మనిషి" అనే నవలత్రాసి ప్రకటించినారు. "రామప్ప రథం" వంటి గొప్ప వ్యాసాలు పత్రికల్లో ప్రకటించినారు. పూర్వపు హైద్రాబాదు రాజకీయ సాంఘికజీవితానికి ప్రతిబింబమైన "గంగు" అనే చక్కని నవల చాలా భాగము వ్రాసి ముగించకుండానే కీర్తిశేషులయినారు. వారి "ప్రజల మనిషి" నవల ఈ వారములో విశాలాంధ్ర ప్రచురణాలయము వారు ప్రకటించి విడుదలచేసినారు. "గంగు" నవలను ముద్రించటానికి కూడా వారే కుతూహలపడుతున్నారు. ఇది సంతోషదాయకమైన విషయం. "ఊరికి చేసిన ఉపకారం పిసుగుకు చేసిన సింగారం" అనే తెలుగు సామెత తెలుగు దేశములోని చాలామంది మహాపురుషులకు వలెనే శ్రీ అళ్వారుస్వామిగారికికూడ అతకాలా వర్తించింది. ఆయన 48 ఏండ్ల జీవితములో దేశ సేవకు వినియోగమైనది చాలా తక్కువ. 30 ఏండ్లు కాని ఆయనపేరు చిరస్థాయిగా ఉండేది ఆయనసృష్టించిన సాహిత్యమే అని తేలింది. ఎప్పుడో జ్ఞాపకము వచ్చినప్పుడు మాత్రము మనస్సులకలుక్కుమనే మిత్రులం ఏమీ చేయలేకపోయినాము భగవంతుడు ప్రాణికోటికి ప్రసాదించిన మరవు అనే అమోఘ వరం మాత్రము కీర్తిశేషుం ఒక్కటుంటుంది దగ్గరే మొక్కవోయింది ఈనాటి రెండవ పదూ॥ ఇది వాక్యాంశలి".

పెబ్బేరులో పశు ప్రదర్శన

(మా ప్రత్యేక విలేఖరి)

పసవరి, ఫిబ్రవరి

గతమాసం 29 వ తేదీన పెబ్బేరులో శ్రీ దేశ్వరీ జాతర సందర్భంగా యేర్పాటు చేయబడిన పశు ప్రదర్శన పోటీలో నెగ్గిన పశువులకు పసవరి సమితి అధ్యక్షుడు శ్రీ యం. జగన్నాథరెడ్డి బహుమతుల నందజేశారు. ఇచటి సర్పంచ్ శ్రీ బుర్రారెడ్డి యెద్దునకు ప్రథమబహుమతి లభించింది. ల॥ శ్రీ దేశ్వరీ జాతర జనవరి 25 నుండి 29వరకు జరిగింది. చివరిరోజున జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి డి.డి.ఓ. శ్రీ రామ్‌చందర్ తదితర జిల్లాకు అధికారులు హాజరయ్యారు.

పెబ్బేరు సర్పంచ్ శ్రీ వి. వెంకటరెడ్డి స్వాగతంచెబుతూ ముందుముందు జాతర అభివృద్ధికి జిల్లాకుండి తగు సహాయం అందజేయాలని అభ్యర్థించారు.

శ్రీ జగన్నాథరెడ్డి మాట్లాడుచు నేటి అత్యవసర పరిస్థితిలో రైతులు అధికసంటలు పండించాలని అందుకై మన రైతులు ముఖ్యంగా పశువులపై ఆధారపడాల్సియుందని కనుక పశువుల అభివృద్ధికి రైతులు శ్రద్ధవహించాలని, కేవలం బహుమతులను బడయు దృక్పథముండరాదనీలన్నారు.

డి.డి.ఓ. శ్రీ రామ్‌చందర్ మాట్లాడుచు వ్యవసాయోత్పత్తి అధికంచేయుటకు పలువినపలహాలను జిల్లాకు అధికారులనుండి పొందవచ్చునీ తెలిపారు.

ప్రతి సంవత్సరం బహుమతులై జిల్లాకుండి కొండబ్బు కేటాయించబడేది. కాని యీ సంవత్సరము అత్యవసర పరిస్థితి దృష్ట్యా జిల్లాకుండి సహాయం లభించలేదు. అందువల్ల పంచాయత్ కమిటీ మండి యేబహుమతులకు డబ్బు వెచ్చింపబడింది.

కృష్ణారెడ్డిపేట జాతర

మాఘ శుద్ధ పంచమి (జనవరి 30) నుండి శ్రీకృష్ణారెడ్డిపేట జాతరగూడ జరిగింది. ఇంతవరకు యీజాతర ప్రత్యేకముగా జరిగేది కానియీసంవత్సరం గద్వాల జాతర యిదే సమయంలో ప్రారంభించబడినందున అనుకున్న ప్రకారం జాతర సాగలేదని తెలుస్తున్నది.

రాష్ట్ర ఇంజనీర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 4

పరిధాన ఇంజనీర్లు మరియు యితరుల పెద్దపెట్టున మార్పు చేయడము సమీపభవిష్యత్తులో ఉండబోదని రాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలిపారు.

పర్యవసానం డెప్యుటేషన్‌లో ఉన్న ఇంజనీర్లు మల్లారెడ్డి మరియు శ్రీనివాసరావు త్వరలో స్టేట్ సర్వీస్‌లో చేరగలరు.

.....

ప్రిన్స్ నరోదం దంపతుల కలకత్తా ప్రయాణం

మద్రాస్, ఫిబ్రవరి

కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహనూక్, ప్రిన్సెస్ మోనిక్‌లు యీ ఉదయం ప్రత్యేక విమానంలో మద్రాస్ నుండి కలకత్తా వెళ్ళారు. మీనంబాక్కం విమానాశ్రయములో మద్రాస్ గవర్నరు శ్రీ విష్ణురాం మేధీ, ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, తదితర ఉన్నతాధికారులు వీడ్కోలిచ్చారు.

లోని చాలామంది మహాపురుషులకు వలెనే శ్రీ అళ్వారుస్వామిగారికికూడ అతకాలా వర్తించింది. ఆయన 48 ఏండ్ల జీవితములో దేశ సేవకు వినియోగమైనది చాలా తక్కువ. 30 ఏండ్లు కాని ఆయనపేరు చిరస్థాయిగా ఉండేది ఆయనసృష్టించిన సాహిత్యమే అని తేలింది. ఎప్పుడో జ్ఞాపకము వచ్చినప్పుడు మాత్రము మనస్సులకలుక్కుమనే మిత్రులం ఏమీ చేయలేకపోయినాము భగవంతుడు ప్రాణికోటికి ప్రసాదించిన మరవు అనే అమోఘ వరం మాత్రము కీర్తిశేషుం ఒక్కటుంటుంది దగ్గరే మొక్కవోయింది ఈనాటి రెండవ పదూ॥ ఇది వాక్యాంశలి".

శ్రీ బండారు తమ్మయ్య సన్మానము

దేవరపల్లి, ఫిబ్రవరి 5

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా దేవరపల్లి గ్రామంలో జనవరి 27వ తేది సాయంత్రము విమర్శకాగ్రేసర, ధర్మభూషణ శ్రీ బండారు తమ్మయ్యకు సన్మానం జరిగింది.

ఉభయభాషా ప్రవీణ శ్రీ లోడే పూడి వెంకట్రావు సన్మాన సభ కార్యక్రమ నిర్వహించి 40 సంవత్సరాల నుంచి శ్రీ తమ్మయ్యగారు చేయుచున్న శాసాహిత్య సేవను గొనియాడారు.

శ్రీ తమ్మయ్యగారు అంధ్రీకరించిన కుమార సంభవము అను కావ్యమును శ్రీ పెద్ది వెంకటేశ్వరరావుగారు ఆవిష్కరించారు.

శ్రీ తమ్మయ్య కాము తెనిగించిన కుమారసంభవమును గురించి విశదీకరించి దేవరపల్లి వాస్తవ్యులును ఆయుర్వేద వైద్యులునగు శ్రీ చిమిరాల చంద్రశేఖరయ్యగారికి కుమారసంభవమును సమర్పించారు.

చందనతాంబూలములను కార్మికులు వాను నూతన వస్త్రములను నూటపదార్లను చంద్రశేఖరయ్య వస్త్రములను చోరగుడి వాస్తవ్యులయిన చిమిరాల కోటిరామ్మతమ్మయ్యకొసంగి సన్మానించారు.

శ్రీ యుతులు విష్ణుభట్ల రామలింగశాస్త్రి కోగంటి మల్లికార్జునరావు, చలవాది రామయ్య, యల్. వి. కె. మల్లయ్య, కోర్ల బాలరాజు, కె. చెన్నబసవన్న, దేవరపల్లి వెంకటసుబ్బారావులు శ్రీ తమ్మయ్య శాస్త్రము లను పఠించినారు.

శ్రీ యుతులు గిద్దబూరు రామబసవరాజు బూసాచినవీరయ్య ప్రభృతి పద్యములను చదివారు.

శ్రీ తమ్మయ్య కృతికర్తను ఆశీర్వదించారు. శ్రీ చంద్రశేఖరయ్య వందనసమర్పణ చేశారు.

10 వ సంయుక్త వారం
ఈగల్ ఫిల్మ్స్:

ప్రొఫెసర్

(ఈస్ట్‌మన్ కలర్)

తా: మమ్మీకపూర్, కల్పన, లలితాపవార్.
సంగీతం: శంకర్ జైకిషన్
దర్శకత్వం: లేఖ్ టాండన్

రాయల్ - హైదరాబాద్
నటరాజ్ - (సికింద్రాబాద్)
ఆటలు: 2-30, 7-30, 10-30.
—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణసభ నల్గురు శిరమురాల వయస్సు 91 సంవత్సరాలు మొన్న దివంగతులైనారు.

10 వ సంయుక్త వారం

ప్రభాత్ లో
ప్రత్యేక వేళలు:
2-00, 6-00, 9-30

జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

(తెలుగు)

ప్రభాత్ - హైదరాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-30
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2-00, 6-30, 10-45.
—విజయ విడుదల.

16 వ సంయుక్త వారం
సారథి స్టూడియోస్.

ఆత్మబంధువు

దర్శకత్వం: రామకృష్ణ

దీపక్ సెలెక్ట్
హైదరాబాద్ బోలారం
ఆటలు: 2-00, 7-30, 10-30.
—నవయుగ.

నేడే చూడండి!
మద్రాసు ఫిల్మ్‌సన్ అసోసియేషన్ మొదటి బహుమతి పొందినది
ప్రగతి ఆర్టు ప్రొడక్షన్స్:

మా బాబు

(కొత్తవింటు) (తెలుగు)

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, రమణారెడ్డి.

రాజేశ్వర్ టాకీస్
సికింద్రాబాదు
ఆటలు: 2-00, 7-30, 10-30

4 వ సంయుక్త వారం
ఫిల్మ్ ఫ్రెండ్స్:

11,000 లడ్డియాం

దర్శకత్వం: కె. ఎ. అబ్బాస్. సంగీతం: ఎస్. దత్తా.
తా: మాలాసిన్హా, కారత్‌భూషణ్, హెలెన్, మురాద్.

లిబర్టీ & ప్రకాశ్
హైద్రాబాద్ హైద్రాబాద్
ఆటలు: 2-45, 7-30, 10-00 గం.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నిజమైన ప్రేమకు మార్గదర్శిని
ఎల్. బి. లక్ష్మణ్స్:

అన్నా-నన్నా

దర్శకత్వం: హృషికేశ్ ముఖర్జి
సంగీతం: శంకర్ జైకిషన్
తా: దేవానంద్, సాధన, సంధ్యారాయ్, నజీర్ హుసేన్ ముఖ్రి.

ఐసంత్ & అజంతా
హైద్రాబాద్ సికింద్రాబాద్.
ఆటలు: 2-15, 7-30, 10-30. ఆటలు: 2-30, 7-30, 10-30.
మరియు హాలీక్- (కాలర్డ్)
8-2-63 నుండి: శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్-(వరంగల్)
—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

రాకపోకలు

ఆర్థిక, సహకారశాఖల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఫిబ్రవరి 7వ తేదీన కాచీగూడ నుంచి బయలుదేరి కర్నూలు పట్టణానికి వెళ్ళుతారు. అక్కడి నుంచి శ్రీశైలం వెళ్ళి ఫిబ్రవరి 9వ తేదీన కర్నూలు మార్గంగా రాజధానికి తిరిగి వస్తారు.

.....

గోవాలో కొత్త ఐన్సు రూట్లు

పాంజిం, ఫిబ్ర 5

గోవాలో పారిశ్రామిక రవాణా సౌకర్యాలు అధికం చేయడానికిగాను కొత్తగా 9 ఐన్సు రూట్లను ప్రారంభించడానికి అనుమతించడానికి గోవా ప్రభుత్వం నిర్ణయించింది.

భారత ప్రభుత్వం

ఆహార మరియు వ్యవసాయ మంత్రాంగం

నెం. 8 (29) - 62-ST-I-
డిస్పోజల్స్ సి.

హైదరాబాద్, కాండూర్, యాదగిరి, వరంగల్, జమ్మికుంట సెంట్రల్ స్టోరేజి డిపోలలోగల పబ్లిక్-స్టాండర్డ్ ఆహార ధాన్యముల అమ్మకమునకు ఖాద్యతుని తరఫున సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు రీజనల్ రైతెక్టర్ (ఆహార) పదరన్ ప్రాంతం నెం. 2 లక్ అవెన్యూ మంగళ విలాస్ మద్రాసు - 4 కు నిర్ణీత టెండర్ ఫారములలో (మారుటకు వీలులేని) నగదు రు 5/- (వాపసు యివ్వబడని) పైకము చెల్లించి నిర్ణీత ఫారముల పొంది టెండర్లు 27-2-63 సాయం 3-0 గం వరకు అందునట్లు పంపవలెను. పైకం చెల్లించిన రసీదును టెండరు వెంట ఇతపరుచవలెను లేనియెడల పరిశీలించబడవు. గెలుపొందిన టెండరుదార్లను ఇతర షరతులకు పట్టాకు ఎగుమతి చేయుటకు అంగీకరించబడును.

DA: 2802 (87)/62

విందుపదార్థముల సమస్తనుపరిష్కరించనివ్వండి

అల్పోదరమైన మొగలై డిషెస్, దక్షిణదేశ భోజనం, ఉత్తరదేశపు మిఠాయిలు, మాంసాహారము, మరియు పరిశుభ్రమైన శాకాహార విందుల క్యాటరింగ్ కంట్రాక్టులు నిర్వహించబడును. స్థానికములో 10 మరియు పైగా గల వ్యక్తులు జిల్లాలలో 100 మరియు పైగా గల వ్యక్తులు: ప్రతి వ్యక్తికి రు: 1/- నుండి రు: 20/- వరకు భిన్నమైన రేటు: పార్టీలు, విందులు, దిన్నర్లు అందముగా ఏర్పాటుచేయబడును.

సంప్రదించండి: కాస్మోపాలిటన్ క్యాటరర్స్
774, చాదిరిసులేమాన్ జా,
(A. A.) హైదరాబాద్- (ఆం. ప్ర.)

8-2-63 శుక్రవారం ఉ॥ 11-30 కు గొప్ప విడుదల

ఏ. వి. ఎమ్స్:

మన్ మౌజి

తా॥ సాధన, కిషోర్‌కుమార్, కుమారిబాజ్, ప్రాణ్ అండ్ ఓంప్రకాష్.

దర్శకత్వం: కృష్ణన్ పంజు. సంగీతం: మదన్ మోహన్. పాటలు, మాటలు: రాజేంద్రకృష్ణ.

దిల్‌షాద్ & మినర్వా
హైదరాబాద్. సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 11-30, 2-30, 7-30, 10-30

మరియు మోహన్- ఔరంగాబాద్ మెజిస్టిక్- జాల్నా

త్వరలో విడుదల: ప్రకాష్- గుల్బర్గా

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

మెసర్స్ కళ్ళ సూర్యనారాయణ కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్ బ్లాక్ నెం 4412

హైదరాబాద్, ఫిబ్రవరి 5
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు)	
సాలకుర్రలు బియ్యం	49.00 58.00
సుజాలు	50.00 59.00
కె. 19 సెంబర్లు	50.00 56.00
దొడ్డుబియ్యం	48.00 51.00
జనంగి	47.00 50.00
వానకరాలు	48.00 58.00
జంగారుతీగెలు	63.00 65.00
గౌరెబియ్యం	45.00 48.00
24 సెంబర్లు	64.00 66.00
ఎస్. కె. వి. బియ్యం	63.00 65.00
కొత్త పాంబట్లు	50.00 59.00
సరంగల్ పాంబట్లు	62.00 75.00
కుసుమబియ్యం	50.00 58.00
పచ్చజొన్నలు	25.00 27.00
తెల్లజొన్నలు	80.00 85.00
తెల్లజొన్నలు	53.00 62.00
పసుపు	148.00 171.00
కందులు పెద్దవి	45.00 48.00
కందులు చిన్నవి	40.00 41.80
మినుములు	60.00 66.00
పెసగలు	45.00 47.50
పెసలు	40.00 42.00
శనలు	27.00 28.00
శిల్లం	48.00 57.00
బొరపశాయలు	150.00 245.00
చింతపండు	50.00 72.00
వుల్లిగడ్డ	25.00 31.00
యెల్లిగడ్డ	108.00 180.00
తెల్లనువ్వులు	88.00 105.00
ఆముదాలు	58.00 59.50
ఛనియాలు	42.00 50.00
కుసుమలు	66.00 68.00
ఇలాతిపల్కు పెద్దది	90.00 95.00
ఇలాతిపల్కు చిన్నది	60.00 64.00
బిస్‌సిగోధుమలు	65.00 72.00
శర్బతి గోధుమలు	49.00 58.00
పత్తిగింజలు	86.00 87.50
కందిపప్పు పెద్దది	65.00 68.00
కందిపప్పుచిన్నది	60.00 62.00
పెసగపప్పు	54.00 62.00
మినుపపప్పు	66.00 69.00
పెసరపప్పు	62.00 64.00
పల్కుమానె 10కిలోలు	15.00 16.06
కల్లుపిండి	23.75 24.00

భారతదేశం : ఆఫ్రేషియా ప్రపంచం

సాంస్కృతిక సంబంధాల ద్వారా సమైక్యతా సాధన

1947 నుంచీ భారతదేశం ఆసియా, ఆఫ్రికాదేశాలతో సాంస్కృతిక సంబంధాలను పటిష్ఠం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నది. విదేశపాలన కాలంలో అంతరించిపోయిన సాంస్కృతిక సంబంధాలపునరుద్ధరణకోసం తత్ఫలమి జరుగుతున్నదనాలి. సమత్వం, పరస్పరగౌరవం, సాంస్కృతిక ఆధిపత్యచిహ్నాల నివారణా దృక్పథంతో సాంస్కృతిక సంబంధాలను విస్తృతపరచుకోడానికి భారతదేశము ప్రయత్నిస్తున్నది.

ఆఫ్రికా-ఆసియా దేశాలతో భారతదేశసంబంధాలకి పూ. రెండవ శతాబ్దానాటివి లేదా అంతకంటె పూర్వపువి. ఆ దేశాలతో మన సంబంధ బాంధవ్యాలను గురించిన ప్రస్తావనలు పురాణేతిహాసాలలోనూ, జానపద గాథలలోనూ అపారంగా వున్నాయి. హిందూ, బౌద్ధ సంస్కృతులప్రభావం ముఖ్యంగా తూర్పుఆసియా దేశాలపై ఎక్కువగావున్న సంగతి సర్వజన విదితమే. ఆదేశాలచరిత్రలలో భారతదేశ సంబంధాల ప్రస్తావనవున్నది. క్రీ. పూ. రెండవ శతాబ్దానాటికే ఆ దేశాలతో భారతవాణిజ్యసంబంధాలు బాగా స్థిరపడి పోయాయి. సాహసోపేతమయిన మనస్తత్వం ఆకర్షణమైన నిరిసంపదలుమూటి భారతీయులు ప్రముఖ్యమైన వర్తమానాలకు సైతం లెక్కచేయకుండా విదేశాలకు వెళ్ళారు. వర్తక, వాణిజ్య కార్యకలాపాలతో ప్రారంభమైన యీ సంబంధాలు సాంస్కృతిక సంబంధాలు కొన్నివందేళ్ళలో రాజకీయ సంబంధాల ఏర్పాటుకు దోహదముకలిగించాయి- భారత వర్తకులు తమ వ్యాపారంతో పాటు భారతీయ సంస్కృతిని వ్యాప్తిలోకి తెచ్చారు- కొందరుఅక్కడే స్థిరపడిపోయారు, వెయ్యివంవత్సరాల మంచి భారతీయులకు ఆ దేశాలతో సంబంధాలున్నందున అక్కడి ప్రజలలో హిందూ, బౌద్ధ సంస్కృతులు వ్యాపించడానికి అవకాశం ఏర్పడింది- రాజకీయ ప్రాబల్యంతో నిమిత్తము లేకుండా భారతదేశం సాంస్కృతిక దండయాత్రను కొనసాగించినదని చంద్రశేఖరులు పేర్కొన్నారు.

సింహళంతో భారతదేశ సంబంధాలు

సింహళంతో భారతదేశ సంబంధాలు అతిప్రాచీనమైనవి- రామాయణములో లంక అనబడినదే సింహళద్వీపం. బుద్ధుడికి సింహళమంటే కడుప్రీతి అయన మూడుసార్లు సింహళం వెళ్ళివచ్చారు. అశోకుడు తన దగ్గర బంధువు మహేంద్రనాయకత్వాన ఒకప్రతినిధివర్గాన్ని సింహళానికి పంపాడు. బుద్ధగయలో సింహళం నుంచి వచ్చే యాత్రికులకు ఒక విశ్రాంతి గృహము నిర్మించడానికి సింహళ రాజు మేఘవర్మ సముద్రగుప్తుని వద్దకు ఒక రాయబారిని పంపినట్లు చరిత్రలో వుంది.

భౌగోళిక సాన్నిహిత్యం, ఒకేవారి ప్రతక సంప్రదాయాలు, మత సాంస్కృతిక సంబంధాల దృష్ట్యా సింహళ-భారతదేశాలు యించుమించు ఒకే రకం జీవిత విధానాలను తీర్చిదిద్దుకున్నాయి. సింహళ-భారతదేశసంబంధాలు యుగాలనాటివనీ, వాటి పునాదులు చాల లోతయినవైనందున ఉభయదేశాలమధ్య చిన్నచిన్నవరుసస్థలుబ్బాన్ని సన్నిహితసంబంధాలకు భంగం కలుగలేదనీ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వెల్లడించిన అభిప్రాయాలను శ్రీమతి బండారునాయకే యిటీవల ఒక చోట ప్రసంగిస్తూ బలపరిచింది.

భారతదేశం - పశ్చిమాసియా

పశ్చిమాసియాతోకూడా భారతదేశానికి అనాది సంబంధాలున్నాయి. సింధు నాగరికతకు అనుకులైన ద్రావిడులు క్రీ. పూ. 5000 కు పూర్వం ఈ దేశానికి రాకముందు ఈజిప్టు, అరేబియా దేశాలలోనూ, ఇరాన్‌లోనూ ఉండేవారట. ఈజిప్టు, సుమేర్, సింధు నాగరికతలలో సమాన లక్షణాలు అనేకం వున్నాయి.

క్రీ. పూ. రెండవ శతాబ్దములో ఇండియా, ఈజిప్టులమధ్య సంబంధాలు ఏర్పడ్డాయి- అప్పుడు ఆ రెండుదేశాల మధ్య వర్తక వ్యాపారాలు మంచి ఉచ్చదశలో వుండేవి. స్వాతంత్ర్యోద్యమాల సందర్భంలో ఉభయదేశాల వాయకులు కలుసుకుని సంప్రతించుకునేవారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినవెంటనే దౌత్యసంబంధాలను ఏర్పరచుకున్న మొదటి కొలిదేశాలలో ఈజిప్టుకటి.

తూర్పు ఆసియా

సైనికర్థిక పరిస్థితి రీత్యా తూర్పు ఆసియా, ఆసియా వర్తకమార్గాలకూ, పశ్చిమలకూ కూడలి. భారతీయ సంస్కృతి పసిఫిక్ ప్రాంతానికి వ్యాపించడానికి తూర్పుఆసియా వారధివంటిది.

ప్రాచీన భారతీయులు ఇండోనీషియాను సువర్ణద్వీపమని పిలిచేవారు. అనేక ప్రాచీన గ్రంథాలలో ఆ ప్రస్థావన ఉన్నది. ఇండోనేషియాతో భారతదేశ ప్రాచీన స్నేహ సంబంధాలను గురించి బౌద్ధుల జాతక కథలలో అభివర్ణించబడ్డాయి. జావాలోని హిందూదేవాలయాలు, హిందూ సత గ్రంథాలు ఆధారంగా చేసే వృత్తాలు యిందుకునిదర్శనం.

తూర్పు ఆసియా ప్రజలకు భారతదేశ మత సాహిత్యమంటే ఎక్కువ మోజు. రామాయణ, మహాభారతాలు స్థానికభాషలలోకి అనువదించబడ్డాయి. వారి ముఖ్య పండుగలలో వాటిని పఠిస్తారు. భారతదేశ ఫక్కీలో అదేశాలలో పెక్కు చోట్ల దేవాలయాలు, విగ్రహాలు కన్పిస్తాయి.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ ఈ దేశాలలో పెక్కింటితో సాంస్కృతిక ఒప్పందాలను చేసుకున్నది.

ఆసియా, ఆఫ్రికాలలో కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకున్న దేశాలనుచూచి భారత దేశం సంతసిస్తున్నది. 1957లో మార్చిలో ఘనాకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన ప్రధానమంత్రి నెహ్రూ ఈ సంఘటన భారతప్రజలకు పరమ సంతోషాన్ని కలిగిస్తుందన్నారు.

భారత దేశ స్నేహ విధానానికి ఆసియా ఆఫ్రికాలలోని అనేక దేశాలు హర్షం ప్రకటించి భారత దేశంతో స్నేహ సంబంధాలను పెంపొందించుకొన్నారు. తమ తమ స్వాతంత్ర్య పోరాటాలను భారతదేశం బలపరచడము వారికి మరిత అనందాన్ని కలిగించింది. 1955 అక్టోబరు 24న ఇండోనీషియా ఉపాధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ హట్టా కలకత్తాలో మాట్లాడుతూ "నేను వకాయిదేశానికి వచ్చినమ కోడం లేదు. జన్మ బంధువులను చూడడానికి వచ్చినట్లుంది. ఆసియా రాజ్యాలకుటుంబానికి చెందినవారము. ఇండోనీషియా స్వాతంత్ర్య పోరాట సమయంలో భారతదేశం సహించిన పాత్రను ఇండోనీషియా మరువజాలదు" అన్నారు.

సాయుధ దళాలకు రిక్రూట్మెంటు

హైదరాబాద్, ఫిబ్రవరి 5

ఈ క్రింద పేర్కొన్న ప్రదేశాలలో ఆయా పేర్లకు ఎదురుగా తెలిపిన తేదీలలో సైనిక, వాయుదళాలకు రిక్రూట్మెంటు జరుగుతుంది:-

టూ వెలర్స్ బంగళా, కడప, ఫిబ్రవరి 21, 22.

ఇన్ స్పెక్షన్ బంగళా, చిత్తూరు. ఫిబ్రవరి 25; 26.

అతరాన్యులకు, అంతకంటె యెక్కువ విద్యపొందినవారికి సైన్యములో చేరడానికి అర్హత వుంటుంది. వారు 17-25 సంవత్సరాల మధ్య వయస్కులై వుండాలి. వంట (పర్సోనల్) ఉద్యోగములు, టాకలి, మంగలి పనులుచేసే వారిని 25 సంవత్సరాల వయస్సుగల వారినంకు తీసుకుంటారు. 48 సంవత్సరాలకు మించని మాజీసైనికులుకూడాఅర్హులే. 16వ్వర 18వ్వర సంవత్సరాల మధ్యవయస్కులయి, బాల్యవిహారం పరీక్షలో ఉత్తీర్ణులయిన బాలురను భారత నౌకాదళంలో తీసుకుంటారు.

రెగ్యులర్ సైన్యంలో కంటాంట్లుగా చేర్చుకోడానికి ఆభ్యర్థులకు వుండవలసిన అర్హతలు ఇవి:- ఎత్తు: 5 అడుగుల 4 అంగుళాలు; బరువు115పౌనులు ఛాతీచుట్టు కొలత 31 అంగుళాలు వుండి పూర్తిగా గాలి పీల్చినప్పుడు మరో 2 అంగుళాలు పెంచగలిగి వుండాలి. (అంటే 31 అంగుళాలు 33) వాస్ కంటాంట్లు (వంట పనివారు, టాకలిపనివారు మగయువతి)గా చేర్చుకోడానికి, కంటాంట్లుగా చేర్చుకోడానికి మాజీసైనికులకుదిగువపేర్కొన్న కనీస శారీరక యోగ్యతలు ఉండాలి:-ఎత్తు 5 అడుగుల 1 అంగుళం, బరువు 105 పౌనులు ఛాతీకొలత30/32 అంగుళాలు.

నావికోయిలుగా చేర్చుకోడానికి అవసరమైన శారీరక అర్హతలు ఇవి: ఎత్తు 5 అడుగులు బరువు 95 పౌనులు, ఛాతీచుట్టుకొలత 28/30 అంగుళాలు. ఇతరశాఖ అన్నివిధాలా యోగ్యులయినవారికి శారీరక ప్రమాణాల విషయములో మినహాయింపు ఇవ్వబడుతుంది.

ఆంధ్రాప్రాచ్యకళాశాల వార్షికోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 5

నల్లకుంటలోని ఆంధ్రాప్రాచ్యకళాశాల వార్షికోత్సవం మహామహోపాధ్యాయ వైయాకరణ పంచానన, శాస్త్రరత్నాకర, కవి కోకిల, మదరాసు రాష్ట్ర సంస్కృత ఆస్థానకవి శ్రీ కె. యస్. కృష్ణమూర్తిశాస్త్రి అధ్యక్షతన 8వ తేదీన జరిగినది. ఈసందర్భంలో శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారికి యా. శిలిలు సమర్పించి సత్కరించారు. పెద్దల ఉపన్యాసములు, కవిపండిత సమ్మేళనము జరిగినవి. ఆంధ్రా ప్రాచ్యకళాశాల పండితులు, భాషాప్రవీణ శ్రీ తంగిరాల అంజనేయశాస్త్రి సంస్కృతశ్లోకరూపమున శ్రీ ఆస్థాన కవులను స్తుతించారు. వ్యాయామ ప్రవీణ యోగానందరత్న శ్రీ యశ్వంతవిద్యార్థి ఆసనాలు ప్రదర్శించారు. హిమాలయ పాదయాత్రలో సంపాదించిన వస్తువులను కూడా చూపారు. ఉపనిషత్సారాయణ శాలివాహనారు కూడా. అధ్యక్షులు సంతసించి శ్లోకరూపమున శ్రీ విద్యార్థులను ఆశీర్వదించారు.

రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి మొన్న ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ వెళ్ళారు.

(మొదటి పేజీ తరువాయి)

సహకార సంస్థల డిపాజిట్లను పెంపొందించాలనీ, ముఖ్యంగా శేరద్రవ్యాంకులు యితర ఉన్నత బ్యాంకుల స్థాయిలో యిది జరగాలనీ, సహకార ఋణాల వ్యవహారాలపై రోర్పాటు చేసిన మెహతా సంఘం సూచించింది. పురపాలక సంఘాలు, విద్యాసంస్థలు, మతైకసంస్థలు తమ అదనపు నిధులను సహకార సంఘాలలో వినియోగించుటలో ఇంతవరకు ఉన్న అడ్డంకులను తొలగించుట ద్వారా ఇది జరగాలి. ఆంధ్రప్రదేశ్, పంజాబ్, మద్రాసు, మైసూర్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు, పురపాలక సంఘాలు ఇతర సంస్థలు తమ అదనపు నిధులను వీలైనంత వరకు, సహకార సంస్థలలో ఉంచుతూటానికి సమ్మతించాయి. ఈ విషయములో త్వరలోచర్యలను తీసుకొమ్మని ఇతర రాష్ట్రాలకు సూచించబడుతోంది.

సహకార మార్కెటింగు సౌకర్యాల అభివృద్ధి ముఖ్యంగా మార్కెటింగుకు ఆర్థిక సహాయ ఏర్పాట్ల అభివృద్ధిని గురించికూడా లోక్సభలో ఫిబ్రవరి 11న జరుగనున్న సహకార మంత్రుల సమావేశములో చర్చకు రాగలవు.

అత్యవసర పరిస్థితి సమయములో సహకార పరపతి సౌకర్యాలను భారీ ఎత్తున విస్తృత పరచవలసి ఉన్నందున సహకార మార్కెటింగు ఏర్పాట్లకు, ప్రోసెసింగు సంస్థలకూ ఆర్థిక సహాయ సమస్యకు విశేషప్రాముఖ్యం వచ్చింది. ప్రస్తుతము విధానము మేరకు ఆయా రాష్ట్రాల కేంద్ర సహకార బ్యాంకులు సహకార సంఘాలు రిజిస్ట్రార్ల సమ్మతి పొందే మార్కెటింగు ప్రోసెసింగు సంఘాలకు స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్థిక సహాయము ఇస్తున్నది. స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా, ఆ విధముగా ముందు సమ్మతి పొందే పద్ధతికి స్వస్తి చెప్పాలా అన్న విషయాన్ని ఆ సమావేశము చర్చిస్తుంది మద్రాసు వంటి కొన్ని రాష్ట్రాలలో కేంద్ర సహకార బ్యాంకు ద్వారా మార్కెటింగు సంఘాలకు ఆర్థిక సహాయం నిమిత్తం రాష్ట్రసహకార బ్యాంకులు ధనం యివ్వడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంగీకరించింది. అట్టి ఋణాలకు 6 లేక 6½ శాతం వడ్డీ వుంటుంది. సహకార బ్యాంకుల ద్వారా యిచ్చే ఋణాలకు ఋణం రేటు తగ్గించాలా అన్న విషయం ఆ సమావేశం చర్చించగలదు.

కేంద్ర సహకార బ్యాంకుల వాటాలలో సహకారమార్కెటింగ్ సంఘాలు పెట్టుబడులు పెట్టే విషయంలో అనేక పద్ధతులు అనుసరించ జరుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో అవుతీసుకున్న మొత్తం పెట్టుబడుల మొత్తాన్ని మించిపోతున్నది. మార్కెటింగ్ సహకార సంఘాల పెట్టుబడుల విషయములో తమ వరతులను సమీక్షించాలని కేంద్రం కోరింది.

ఇద్దరు వైద్యవిద్యార్థుల దుర్మరణం

కర్నూలు, ఫిబ్రవరి 5

కర్నూలు వైద్య కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు ఇద్దరు ఈమధ్య కర్నూలు కడప కాలువలో పడి చనిపోయారు.

నీరు మరికొందరు విద్యార్థులతో ఈ కాలువకు స్నానానికి వెళ్ళారనీ ఇతే నీరు తిరిగిరాలేదని వీరిశవాలుగూడా దొరకలేదని తెలుస్తున్నది.

జూదం, దొంగసారాయి అమ్మకాలపై అదుపు చర్యలు

హైదరాబాదు, ఫిబ్ర 5

జూదము, దొంగసారాయి అమ్మకం మొదలైన వాటిని అదుపు చేయుటకై పోలీసు అధికారులు గత 8 రోజులలో 62 మందిని నిర్బంధంలోకి తీసుకొన్నారు. పోలీసు డిప్యూటి కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ టి. పాన్నయ్య పర్యవేక్షణక్రింద ప్రత్యేక పోలీసు సిబ్బంది జూదపు శేంద్రాలపైన, దొంగసారా అంగళ్ళపైన దాడులు జరిపింది.

అంటువ్యాధులనిరోధానికి నిర్బంధంగా టీకాలు

భారత శిశువైద్యుల మహాసభ సిఫారసు

హైదరాబాద్, ఫిబ్ర 5

అంటువ్యాధుల నిరోధానికయి మశూచి మరియు ఇతర రోగాలటీకాల నిర్బంధం చేయాలనిఅఖిల భారతశిశువైద్యమహాసభ సిఫారసు చేసింది.

ఇరుత నేటితో ముగిసిన మూడు రోజుల వైద్యులసభలకు భారతదేశపు వివిధ ప్రాంతాలనుండి రెండు వందల డెలిగేట్లు రష్యా ఫ్రాన్సు ఇండోనీషియా థాయిలాండ్ ఆఫ్గానిస్థాన్ సిలోన్ లనుండి పరిశీలకులు పలువురు హాజరయినారు.

పాట్నా వైద్యకళాశాల శిశువ్యాధుల ప్రొఫెసర్ డాక్టర్ లాలాఎస్ ప్రసాద్ ఇండియన్ అకాడమీ ఆఫ్ పెడియాట్రిక్స్ (శిశువ్యాధుల) శాఖ అధ్యక్షునిగా ఎన్నుకోబడినారు. ఈ అకాడమీశిశువ్యాధులగూర్చి పరిశోధనల నిర్వహించగలదు. ఈ వ్యాధులు గూర్చి పాఠ్యాగ్రంథాలను ఇతరసాహిత్యాన్ని ప్రచురించుతుంది. ప్రభుత్వము శిశుసంక్షేమ అంశాలపై తగుశ్రద్ధతీసుకునేలా చేస్తుంది.

.....

రక్షణ వ్యవహారాల ప్రచారంలో శిక్షణ

నిజామాబాదులో 8 రోజుల పాటు శిబిరం నిర్వహణ

నిజామాబాద్, ఫిబ్రవరి 5

నిజామాబాదు జిల్లాపరిషత్ వ్యవహారాల ప్రచార ఉపసంఘం ఆధ్వర్యాన బ్లాక్ మున్సిపల్ స్థాయిలో పబ్లిక్ సిటీ వర్కర్ల శిక్షణశిబిరం ఈ నెల 2,3,4 తేదీలందు స్థానిక పురమందిరములో నిర్వహించబడినది.

జిల్లాలోబ్లాక్ స్థాయి, మున్సిపల్ లకు చెందిన రక్షణకమిటీల ప్రతినిధులు ఆయాకమిటీలనుంచి వరుసగా 5.2 శాతమున శిక్షణానికి హాజరైనారు. భారత-చైనా సరిహద్దు వివాదానికి సంబంధించిన తాజా సమాచారం గ్రామస్తులకు సులువుగా తెలుపుటకు వీలుగా ప్రచారకార్యకర్తలకు తగినంత శిక్షణఇవ్వడానికై యీ శిబిరం ఏర్పాటుచేయబడినది. ఈసందర్భములో కార్యకర్తలకు చరిత్ర, భూగోళం భారత-చైనా సరిహద్దులపై సైనిక దృక్పథం ప్రచారపద్ధతులు మొదలైన వాటినిగురించి ప్రత్యేక ఉపన్యాసాలు నిర్వహించబడినవి. పట్టణ మున్సిపల్ చైర్మెన్ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె.వి. గంగాధర్ శివరావు ప్రారంభించారు.

కళ్యాణపురంలోత్సవానికిముందు స్విపర్ డా॥ టి. ఎస్. వంశీ వ్యాధుల లక్షణాలను అళయాలను వివరించారు. స్థానిక గిరిరాజ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణ మూర్తి, శ్రీ వి. ఎస్. శాస్త్రి, శ్రీ జి. తిరుమలరెడ్డి, నిజామాబాదు జిల్లా కలెక్టర్ శ్రీ కె. వి. పటరాజన్, జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ ఇబ్రహీం అలీఖాన్, శ్రీ లక్ష్మణరావు, శ్రీ సమీకుమార్, శ్రీ కృష్ణరావుఆయా అంశాలను పేర్కొంటూ విపులముగా ఉపన్యసించారు. శిబిరం ముగింపు రోజున జరిగిన సభలో నిజామాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ దౌట పల్లి హనుమంతరెడ్డి మాట్లాడుతూ శ్యాంపులో పొందిన శిక్షణద్వారా పథకమిరిచిన విజ్ఞానముతో గ్రామీణ ప్రాంతాలలో కృషి చేయవలసిందని కార్యకర్తలనుద్బోధించారు. డా॥ టి. ఎస్. వంశీ వందన సమర్పణతో శిబిరం ముగిసింది.

9-2-63 (శనివారము) ఉ॥ 11-00 గం. ఆటతో ప్రారంభం

మహాముని వాల్మీకి పవిత్రగాథను మనోరంజకముగా చిత్రించిన గాథ.

జూపిటర్ పిక్చర్స్:

వాల్మీకి

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, రాజసులోచన, రఘురామయ్య, లీలావతి, పద్మనాభం, మీనాకుమారి, రాజనాల, కాంతారావు.

దర్శకత్వం: సి. ఎస్. రావు. సంగీతం: ఘంటసాల.

సాగర్-హైదరాబాద్ మనోహర్-సికింద్రాబాద్

రెండు థియేటర్లలోను శని, ఆది 4 ఆటలు: 11-00, 2-30, 7-30, 10-45

రాజరాజేశ్వరి-వరంగల్ అశోక్-నిజామాబాద్

—ఈస్టిండియా విడుదల.



నేడు సాయంత్రం 2-30 గం॥కు గొప్ప విడుదల

నిర్లక్ష్యముగల తండ్రి, దుర్మార్గుడైన కొడుకు, విధేయతగల తల్లి, కష్టించి పనిచేసే కూతురు గాథను చిత్రించిన ఉత్తమ చిత్రము

పద్మిని పిక్చర్స్:

పెంపుడు కూతురు

(తెలుగు)

నిర్మాత దర్శకుడు: బి. ఆర్. పంతులు సంగీతం: టి. జి. లింగప్ప

తా॥ ఎన్.టి. రామారావు, హరనాథ్‌రావు, రేలంగి, రమణారెడ్డి, బాలకృష్ణ, లలితనత్యం, దేవిక, రమాదేవి, అరుణశ్రీ మొదలగు

కమల్-(హైదరాబాద్) & అలంకార్-(సికింద్రాబాద్)

ఆటలు: 2 30, 7-30, 10-30 గం.

మరియు మార్కండేయ-వరంగల్ రోజీ-కరీంనగర్

ఫిబ్రవరి 6, 7 తేదీలలో 4 ఆటలు:



Edited printed and pblished by N. Nrothm Reddy M. A for the Golkonde Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)